CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 58 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 4 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥
VOLUME :9 ISSUE : 58 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 4 NOVEMBER 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

## లండన్ లో వరుస సమావేశాలు

- లండన్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక దిగ్గజాలతో వరుసగా కీలక సమావేశాలు
- ఎనర్జీ, ఏవియేషన్, సెమీకండక్టర్ రంగాల్లో పెట్టుబడులే ప్రధాన అజెండా
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- రోల్స్ రాయిస్, ఆక్టోపస్ ఎనర్జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఫలవంతమైన చర్చలు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని వివరించి పెట్టుబడులకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్‌లో ఉన్నప్పటికీ, రాష్ట్రాభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన అక్కడ పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు లండన్‌లో పలు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వారికి క్షుణ్ణంగా వివరించారు.

**విశాఖ సదస్సుకు ఆహ్వానం.. ఏపీ విధానాలపై ప్రశంసలు**

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'కు హాజరు కావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలను, పెట్టుబడిదారులకు అందిస్తున్న సహకారాన్ని ఆయన తెలియజేశారు.

వివరాలు 2లో..





# చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి



- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆర్టీసీ బస్సును ఢీకొని, మీద పడిన కంకర లారీ
- ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతో పాటు మహిళలు, చిన్నారి
- ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు, ముగ్గురి పరిస్థితి విషమం
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై పడటంతో చాలామంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..

# జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు



- కల్తీ మద్యం కేసులో జోగి రమేశ్‌ను ఆధారాలతోనే అరెస్ట్ చేశామన్న కొల్లు
- ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే నకిలీ మద్యం తయారీ చేశారని ఆరోపణ
- జోగి రమేశ్, జనార్దనరావు మధ్య సంబంధాలు బహిరంగమేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

# ఏపీకి పెట్టుబడుల జాతర... రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం

- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా 410 ఒప్పందాలు
- రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ అంచనా
- ఇది ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య త్రైపాక్షిక భాగస్వామ్యం అన్న లోకేశ్
- సదస్సుకు హాజరుకానున్న కేంద్ర మంత్రులు, 45 దేశాల ప్రతినిధులు
- రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

వివరాలు 2లో..



# కార్తీక మాసం రద్దీ: ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- పవిత్ర కార్తీక మాసం రద్దీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- కాకినాడ జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రతపై అధికారులకు ఆదేశాలు
- అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచన
- కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ
- క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

వివరాలు 2లో..



# వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి

## మోదీ, అమిత్ షాలకు ప్రియాంక గాంధీ ప్రశ్న



- సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రియాంక గాంధీ
- ప్రధానమంత్రి అనవసర విషయాలు మాట్లాడుతున్నారని విమర్శ
- ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాట్లాడటం లేదని ఆగ్రహం

వివరాలు 2లో..

# జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?: జగన్‌కు పట్టాభి సవాల్

- అన్ని ఆధారాలతోనే జోగి రమేశ్ ను అరెస్ట్ చేశారన్న పట్టాభి
- వివాదాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలు అని విమర్శ
- జగన్ కుటుంబానికే నకిలీ మద్యం కమీషన్లు అని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్ పై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేశ్ ను వైసీపీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం జగన్‌కు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ములకలచెరువు మద్యం కేసులో ఆరోపణలు రాగానే తమ పార్టీ నేత జయచంద్రారెడ్డిని టీడీపీ తక్షణమే సస్పెండ్ చేసిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం

వివరాలు 2లో..

# ఈ కక్ష సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది



- కూటమి ప్రభుత్వం ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడుతోందన్న సజ్జల
- జోగి రమేశ్ అరెస్ట్‌తో ప్రభుత్వ వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని మండిపాటు
- నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత పాత్రపై ఆధారాలున్నాయని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'ప్రభుత్వం' అనే పదానికే అర్థం మారిపోయిందని, ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతోందని వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

# నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను 'తీవ్రవాది'గా చేసిందా?

- తనను తీవ్రవాది అన్నారంటూ తేజస్వి యాదవ్‌పై ఒవైసీ ఫైర్
- గడ్డం, టోపీ ఉంటే తీవ్రవాదినవుతానా అని తీవ్రస్థాయిలో ధ్వజం
- తేజస్వి మాట్లాడుతున్నది పాకిస్థాన్ భాష అని ఘాటు విమర్శ

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న కొద్దీ, రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంటోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తనను "ఎక్స్ ట్రీమిస్ట్ (అతివాది)" అని సంబోధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# డయాబెటిస్ ఉన్నవారు నారింజ పండ్లు తినవచ్చు..

బీనారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.

**విటమిన్ సి..**

నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు

**గుండె ఆరోగ్యానికి..**

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారు కూడా..**

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిర్భయంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి వరాలు ప్రకటిస్తోంది, గత ఇరవై ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఏఐసీసీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. సోమవారం బీహార్‌లో నిర్వహించిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. దేశాన్ని, బీహార్‌ను అవమానించారని ప్రతిపక్ష నాయకులపై ప్రధాని ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా దేశాన్ని, బీహార్‌ను అవమానిస్తున్నారని విమర్శలు చేయడమేమిటని అన్నారు. ఎన్నికలు ఉన్నాయనే కారణంతో వరాలు ప్రకటించడం కంటే ముందు ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీహార్ ప్రభుత్వాన్ని నితీశ్ కుమార్ నడపడం లేదని, ప్రధానమంత్రి, ఇతర వృద్ధులు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతోందని, వారికి ఉపాధి అవసరమని అన్నారు.

# జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు

కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్కు, మరో నిందితుడైన జనార్దనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్దనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

# వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

- మొదటి పేజీ తరువాయి

"గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను అత్యంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నామని" చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భవిష్యత్తును శాసించే గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి కీలక రంగాలపై దృష్టి సారించాలని ఆయన పారిశ్రామికవేత్తలను కోరారు.

**ఆక్టోపస్ ఎనర్జీతో ఇంధన రంగంపై చర్చలు**

ఈ సమావేశాల పరంపరలో భాగంగా, లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా పేరుగాంచిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్ గెరాల్డ్ తో సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు. అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్, ఆధునిక టెక్నాలజీతో కూడిన విద్యుత్ సరఫరా, నియంత్రణ వంటి రంగాల్లో పనిచేసేందుకు ముందుకు రావాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పాలసీలను వివరిస్తూ, విశాఖ సదస్సుకు పక్కా ప్రతిపాదనలతో రావాలని కోరారు.

**రోల్స్ రాయిస్‌తో ఏవియేషన్ రంగంపై దృష్టి**

అనంతరం, ఏరో ఇంజిన్లు, డీజిల్ ప్రొపల్షన్ సిస్టమ్స్ తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రోల్స్ రాయిస్ గ్రూప్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఆ సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీఓ) నిక్కీ గ్రేడీ స్మిత్‌తో చర్చలు జరిపారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి అనువైన పారిశ్రామిక వాతావరణం ఉందని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఉన్న మిలిటరీ ఎయిర్ ట్రైనింగ్ ప్రస్తావిస్తూ, అక్కడ విమానాల మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. అలాగే, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఏవియేషన్ ఎకోసిస్టం, ఎంఆర్ఓ ఫెసిలిటీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను ప్రస్తావించారు. విశాఖ, తిరుపతిలలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని రోల్స్ రాయిస్ ప్రతినిధులను సీఎం కోరారు.

**సెమీకండక్టర్, బ్యాటరీ రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి**

ఈ పర్యటనలో భాగంగా ఎస్ఆర్ఏఎమ్ & ఎమ్ఆర్ఏఎమ్ గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరానందాని, శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ డైరెక్టర్ సంపత్ కుమార్ మల్లయతో కూడా ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ చర్చల ఫలితంగా, రాష్ట్రంలో సెమీ కండక్టర్స్, అధునాతన ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుపై ఎస్ఆర్ఏఎమ్ & ఎమ్ఆర్ఏఎమ్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను కూడా సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. వ్యక్తిగత పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి దార్శనికతతో చేస్తున్న ఈ ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సమావేశాల్లో ముఖ్యమంత్రితో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# కార్తీక మాసం రద్దీ: ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, కాకినాడ జిల్లా పరిధిలోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలకు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, ఆ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల జాబితాను కూడా సిద్ధం చేసి, వాటి వద్ద రద్దీని పర్యవేక్షించాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తర్వాత రోజుల్లో రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. "భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసరాలు, క్యూ లైన్ల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలి. రద్దీకి తగినట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. ఆలయాల సమీపంలోని జాతీయ రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలి" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీకి పెట్టుబడుల జాతర... రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025'ను నిర్వహించనుంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలోకి రూ.9.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే దిశగా కీలకమైన 410 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సదస్సు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల మధ్య ఒక బలమైన త్రైపాక్షిక భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని స్పష్టం చేసింది. ఈ సదస్సు వివరాలను ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ సదస్సు ఒక ఉత్ప్రేరకం (కెటలిస్ట్)గా పనిచేస్తుందని ఆయన అభివర్ణించారు. అభివృద్ధిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి విస్తరింపజేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి, యువత సాధికారతకు దోహదపడాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, "వేగాన్ని కొరుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి" (కంపెనీస్ దట్ వాల్యూ స్పీడ్ విల్ చూజ్ ఆంధ్రప్రదేశ్) అనే నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు. "ఈ సదస్సు మన ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ ప్రణాళికలు కలిగిన కార్పొరేట్ సంస్థల మధ్య ఒక గొప్ప భాగస్వామ్యం. ఇక్కడ కుదిరే ప్రతి ఒప్పందం మన యువత కలలకు మేము ఇచ్చే హామీ. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగాన్ని, నమ్మకాన్ని, అవకాశాన్ని ఎంచుకోవడమే. తెలుగు వారి ఆత్మగౌరవం పునాదిగా, ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం నిర్మించిన వేదిక ఇది" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

సదస్సు ముఖ్యాంశాలు, ప్రముఖుల హాజరు

ఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 48 సెషన్లు జరుగనున్నాయి. ఇందులో ఒక ప్లీనరీ, 27 టెక్నికల్ సెషన్లు, 3 స్టాండలోన్ సెషన్లు, 11 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సెషన్లు ఉంటాయి. జీ20 సభ్య దేశాలతో సహా 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొననున్నారు. ఈ సదస్సు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కీలక మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ వంటి ప్రముఖులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు తెలపనున్నారు. అంతేకాకుండా, ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో వికేంద్రీకృత అభివృద్ధిని బలపరుస్తూ, 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.

**గత 16 నెలల ప్రగతి.. కంపెనీలు ఏపీని ఎందుకు ఎంచుకుంటున్నాయి?**

గత 16 నెలల్లో తమ ప్రభుత్వం సాధించిన పారిశ్రామిక ప్రగతిని లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1.5 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కేవలం 14 నెలల్లోనే ఫాస్ట్-ట్రాక్ పద్ధతిలో అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు. గూగుల్ సంస్థ విశాఖలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటుకు సుమారు రూ.15 బిలియన్ల పెట్టుబడి పెట్టడం, బీపీసీఎల్ రిఫైనరీ కోసం రూ.1 లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కోసం రూ.1.65 లక్షల కోట్లు కేటాయించడం వంటివి రాష్ట్రంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. దేశంలోని టాప్-10 సోలార్ తయారీదారులలో ఐదు కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు ఏపీని ఎంచుకున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వంతో నిర్మాణాత్మక భాగస్వామ్యం, సింగిల్ విండో విధానం ద్వారా ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం వంటి కారణాల వల్లే కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని లోకేశ్ విశ్లేషించారు. రాష్ట్రంలో ఉన్న నైపుణ్యం గల యువశక్తి టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలను ఆకర్షిస్తోందని, గ్లోబల్-గ్రేడ్ లాజిస్టిక్స్, నిరంతర విద్యుత్ సరఫరా, కనెక్టివిటీ వంటివి గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి కారణమవుతున్నాయని తెలిపారు.

**నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే**

# నన్ను 'తీవ్రవాది'గా చేసిందా?

- మొదటి పేజీ తరువాయి

కిషన్‌గంజ్‌లో జరిగిన ఓ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తేజస్విపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఇంటర్వ్యూలో, ఒవైసీతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదని తేజస్విని అడగ్గా.. "ఒవైసీ ఒక అతివాది, ఛాందసవాది.. తీవ్రవాది" అని సమాధానమిచ్చారని అసదుద్దీన్ ఆరోపించారు. "నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను తీవ్రవాదిగా చేసిందా? నేను నా మతాన్ని గర్వంగా పాటిస్తున్నందుకే నన్ను ఇలా అంటారా? మీ తండ్రి (లాలూ ప్రసాద్ యాదవ్)కి భయపడని వాడిని, లొంగని వాడిని చూసి మీకు ఇంత ద్వేషమా?" అని ఒవైసీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్ పాకిస్థాన్ భాష మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఒవైసీ ప్రసంగం, తేజస్వి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను ఎంఐఎం పార్టీ 'ఎక్స్'లో పంచుకుంది.

2025 బీహార్ ఎన్నికల కోసం మహాఘట్‌బంధన్‌లో సీట్ల సర్దుబాటుకు ఎంఐఎం ప్రయత్నించింది. దాదాపు ఆరు స్థానాలు ఆశించినప్పటికీ, ఆర్జేడీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ, తేజస్విపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్రంలోని 243 స్థానాల్లో 100 స్థానాల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అవసరమైతే భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి 'థర్డ్ ఫ్రంట్' ఏర్పాటు చేస్తామని ఒవైసీ ప్రకటించారు. 2020 ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలుచుకుంది. అయితే, గెలిచిన వారిలో నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత ఆర్జేడీలో చేరారు. బీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలకు సరైన రాజకీయ నాయకత్వం లేదని, ఆ లోటును తాము భర్తీ చేస్తామని ఒవైసీ చెబుతున్నారు. ఆర్జేడీకి సాంప్రదాయంగా ఉన్న 'ముస్లిం-యాదవ్ (ఎంవై)' ఓటు బ్యాంకును చీల్చడమే లక్ష్యంగా ఒవైసీ పావులు కదుపుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఎన్డీయే, మహాఘట్‌బంధన్ కూటములకు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి, తిరిగి హైదరాబాద్‌లోని కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న వారే వీరిలో అధికంగా ఉన్నారు. ప్రయాణికుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం హృదయవిదారకంగా మారింది. మృతుల్లో బస్సు డ్రైవర్ దస్తగిరి, లారీ డ్రైవర్ సహా 12 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో కంకరను తొలగించి, అందులో చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు కండక్టర్ రాధ సహా 15 మందిని సురక్షితంగా కాపాడారు. ఈ క్రమంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రిలో ఒకేచోట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

# జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?: జగన్‌కు పట్టాభి సవాల్

- మొదటి పేజీ తరువాయి

ఇదేనని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. పక్కా ఆధారాలతోనే జోగి రమేశ్ ను అధికారులు అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని తెలిపారు. ఈ కేసులో నిందితుడైన అద్దేపల్లి సోదరులతో జోగి రమేశ్ జరిపిన ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌లు వాస్తవం కాదా? అని పట్టాభి నిలదీశారు. "నకిలీ మద్యం దందా ద్వారా వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దండుకున్నది నిజం కాదా? విదేశాల్లో నడిచిన దందాను ఇక్కడ కూడా అమలు చేయడానికి శిక్షణ ఇచ్చి, నకిలీ మద్యం తయారు చేయించింది వాస్తవం కాదా?" అని పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ కుటుంబ సభ్యులకు కమీషన్లు ముట్టజెప్పడానికే సాగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. నైతిక విలువలు ఉంటే తక్షణమే జోగి రమేశ్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఈ కక్ష సాధింపు నారా వారి**

# కొత్త చట్టంలా మారింది

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యక్తులను గాలికి వదిలేసి ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్‌తో వీరి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని ఆయన విమర్శించారు. నకిలీ మద్యం కేసు వ్యవహారం పూర్తిగా సజ్జల అభిప్రాయం, ఈ వ్యవహారంలో టీడీపీ నేత జయచంద్రారెడ్డి పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని, అందుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. జయచంద్రారెడ్డి మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి, వారి షాపుల్లోనే అమ్ముతున్నారని ఆరోపించారు. ఆయనకు అధికారంలో వ్యాపారాలు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లోనూ స్పష్టంగా పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇంత స్పష్టంగా ఆధారాలున్నా, వాస్తవాలను పక్కనపెట్టి వైసీపీ నేతలపై నెపం మోపడానికి జోగి రమేశ్‌ను అసంబద్ధంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ గ్రూపుల గొడవల్లో జరిగిన జంట హత్యల కేసును తమ పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై పెట్టారని ఆరోపించారు. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారం చేస్తే, సంబంధం లేని వైసీపీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిచి వేధిస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అరెస్ట్ చేస్తే హైకోర్టు కూడా పోలీసుల తీరును ఆక్షేపించిన సంగతి గుర్తుచేశారు. రాష్ట్రంలో లోకేశ్ 'రెడ్ బుక్' పాలన నడుస్తోందని, ఆయన నేతృత్వంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారని సజ్జల విమర్శించారు. "ప్రతిపక్షం గొంతు వినిపించకూడదనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కేవలం వాంగ్మూలాల ఆధారంగా వైసీపీ నేతలను అరెస్ట్ చేసి జైళ్లలో పెడుతున్నారు. కక్ష సాధింపే 'నారా వారి కొత్త చట్టం'లా మారింది" అని ఆయన వ్యాఖ్యానించారు. జోగి రమేశ్ ఇంట్లో సీసీటీవీలు, హార్డ్ డిస్కులు దొరికాయంటూ చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని, నేరం చేయకపోయినా తమ నేతలు శిక్షలు గురవుతున్నారని అన్నారు. ఇన్ని జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదని సజ్జల విమర్శించారు.

# భద్రతా ప్రమాణాలు విధిగా పాటించాలి...



**అమలాపురం రూరల్, పెన్ పవర్, నవంబర్ 03:** అమలాపురంలోని డీ.టి.ఓ కార్యాలయంలో స్కూల్స్ / కాలేజీ ట్రాన్స్ పోర్ట్ ఇన్ ఛార్జ్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా బడి బస్సుల భద్రతా ప్రమాణాలపై అవగాహన,తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ముఖ్య సూచనలు చేశారు.ప్రతి స్కూల్ / కాలేజీకి మోటార్ వెహికల్స్ ఇన స్పెక్టర్స్ వచ్చి ఆకస్మిక తనిఖీలు చేపడతారని,నిబంధనలు పాటించని బస్సులకు మోటార్ వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డీ.టి.ఓ పేర్కొన్నారు.బడి బస్సుల డ్రైవర్లు, అగ్నిమాపక అధికారులు మరియు వైద్యులుతో కలిపి త్వరలోనే ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు.సమావేశంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రవికుమార్ బడి బస్సుల భద్రతా అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు స్కూల్స్ / కాలేజీల ట్రాన్స్ పోర్ట్ ఇన్ ఛార్జ్ లు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## రాజమండ్రి పరువు బ్రస్టు పట్టిస్తున్న ఈవీఎం
# ఎమ్మెల్యే ను సస్పెండ్ చేయాలి



- మద్యం సిండికేట్ లో పార్టీ అనుచరులు
- మజ్జి, కిలపర్తి దళారిల పాత్ర
- మద్యం కేసుల్లో తెలుగుదేశం అధిష్టానం ద్వందనీతి
- మాజీ ఎంపీ , వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ విమర్శలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3**

నగరంలో మద్యం సిండికేట్లతో లోపాయి కారి సంబంధాలు కలిగిన పార్టీ అనుచరులతో కమిషన్లు దండుకుంటూ రాజమండ్రి పరువును బ్రస్టు పట్టిస్తున్న ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ను చిత్తశుద్ధి , నైతికత ఉంటే ఆ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేయాలని మాజీ ఎంపీ , వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో మద్యం కేసు, నకిలీ మద్యం కేసులు నడుస్తున్న తరుణంలో నిందితుల మాటపై మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో నిందితులు ఆ పార్టీ వారేనని, వారికి గత ఎన్నికల్లో టికెట్లు కూడా ఇచ్చారని, చంద్రబాబు తో ఫోటో దిగారని , నిందితులు పెద్ద తలకాయల పేర్లు చెప్తే వారిని కూడా అరెస్టు చేస్తారా అని భరత్ ప్రశ్నించారు.

రాజమండ్రిలో మద్యం సిండికేట్ లో తెలుగుదేశం నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు దళారి పాత్ర బయటపడగా ఏ ఐ సాకుతో బకాయించగా , రెండో దళారీ అవతారం మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాసు వాయిస్ బయటకు రావడం మద్యం సిండికేట్ తో ఈవీఎం ఎమ్మెల్యే బినామీ పాత్రకు నిదర్శనమన్నారు. కిలపర్తి ఎమ్మెల్యేకు బంధువు అని, ఒక షాపుకు లక్ష 40 వేల రూపాయల కమీషన్ ఎమ్మెల్యేకి, మీడియాకి ఇచ్చేలాగా వాయిస్ బయటపడడం సిగ్గుచేటు అన్నారు. నగరంలో మద్యం సిండికేట్, నకిలీ మద్యం కేసుల పై సుమోటోగా పోలీసులు కేసులు నమోదు చేయాలని, లేదంటే తాను జిల్లా కోర్టులో ను, హైకోర్టులోను ప్రైవేటుగా కేసులు వేస్తానని తెలిపారు.

కాశీ బుగ్గ మృతులు ప్రభుత్వ వైఫల్యమే

కాశీ బుగ్గలో ప్రైవేటు దేవాలయంలో జరిగిన మృతులకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని భరత్ రామ్ విమర్శించారు. ప్రైవేట్ ఆలయాలపై ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం, పోలీసులు తెలియదని చెప్పడం ప్రజలను మభ్య పెట్టడానికే నన్నారు. ప్రైవేటు ఆలయ యజమాని పండు వృద్ధున్ని అరెస్టు చేయడం విచారకరమన్నారు. గతంలో తిరుపతి తిరుమల, సింహాచలం ప్రభుత్వ ఆలయాల్లో జరిగిన సంఘటనలో మృతులకు బాధ్యులైన పాలకవర్గ చైర్మన్ల ను ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న తన పైన, తమ కార్యకర్తలపై అక్రమ పోలీస్ కేసులు పెడుతున్నారని పేర్కొంటూ, ఇలాంటివి వంద కేసులు పెట్టిన భయపడేది లేదని, నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని భరత్ స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లో జవాబుదారీతనం అవసరం

## తుఫాన్ లో సేవలు అందించిన అధికారులను కలెక్టర్ అభినందన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3**

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మొంథా తుఫాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. జిల్లాలో తుఫాన్ అనంతర పరిస్థితులను సమీక్షిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించి పోస్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విపత్తుల సమయంలో మరింత వేగంగా స్పందించే విధానాన్ని బలోపేతం చేయనున్నట్లు చెప్పారు.

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాలలో మిగిలిన వివరాలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా ప్రజా గ్రీవెన్స్ సెల్ (పీజీ ఆర్ ఎస్) లో 200 లకు పైగా అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో నాణ్యత, స్పష్టత ఉండాలని, నిర్ణీత కాలపరిమితిలో చేయాలని కలెక్టర్ సూచించారు.

ధవళేశ్వరం లో మంగుళూరు మహాలక్ష్మి ఇంటి స్థలం కోసం అర్జీ అందజేశారు.

ధవళేశ్వరం గాయత్రి నగర్, టిడ్కో గృహాలు, రెవెన్యూ కాలనీ ప్రాంతాల నుంచి శ్మశాన వాటికకు వెళ్లే ప్రధాన సీసీ రోడ్డు మార్గం కారణంగా మృతదేహాల రవాణాలో అసౌకర్యం కలుగుతోందని, శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ కూడా నిర్మించలేదని హౌసింగ్ బోర్డు కాలనీ నివాసులు ఎం. లక్ష్మణ్ రావు తదితరులు అర్జీ అందజేశారు. గ్రామ పంచాయతీ అధికారులు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అంచనా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిడదవోలు మండలం పెండ్యాల గ్రామానికి చెందిన నంబూరి రామభద్రరాజు సర్వే నంబర్ 69 లో గల 8.95 ఎకరాల భూమి గ్రామస్థులకు చెందినదనీ, దేవాదాయ భూమిగా రికార్డులో ఉందని వివరించారు. నిడదవోలు తహసిల్దార్, ఎండోమెంట్ సహాయ కమిషనర్ విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలానికి చెందిన కే. త్రివేణిక దేవి, నల్లజేర్ల మండలం అవపాడు గ్రామంలోని సర్వే నంబర్ 822/2 లో ఉన్న భూమి తమ పేరుకు బదులు జి. రామలింగరాజు పేరుతో తప్పుగా నమోదు అయిందని అర్జీ అందజేశారు. పీజీ ఆర్ ఎస్ లో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డిఆర్ఓ టి. సీతా రామమూర్తి, డీఎస్పీ విద్య, సీపీఓ ఎల్ అప్పల కొండ, వివిధ విభాగాల జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

# రెవెన్యూ ముసుగులో ఇసుక అక్రమ రవాణా

## కాసులు ఇచ్చుకో కావాల్సినంత దోచుకో.. రెవెన్యూ శాఖ తీరు..

**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 3:** సీతానగరం మండలంలోని అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా జరుగుతుంది. కొంతమంది రాజకీయ నేతల అండదండలతో ఇసుక అక్రమార్కులు దర్జాగా ఇసుకను అక్రమ రవాణా చేస్తూకోట్లకు పడగలెత్తుతున్నారు. వాస్తవానికి సీతానగరం మండలంలోని ప్రభుత్వపరంగా ఎటువంటి ఇసుక రీచ్ లు లేవుప్రభుత్వ అనుమతులతో అధికారికంగా నిర్మించే అభివృద్ధి భవనాలకు మాత్రం ఇసుక సరపరా చేసే విధానం ఉంది.ప్రైవేటు ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక సరఫరా చేయాలంటే రెవిన్యూ, పంచాయతీ అధికారుల అనుమతులు తప్పనిసరి మండలంలోని సీతానగరం కైలాసగిరి ర్యాంపు నుండి పట్టపగలు ఇసుక అక్రమార్కులు ఇవేమీ పట్టించుకోకుండాధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని ఇష్టారాజ్యంగా తరలించకు పోతున్నారు.ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవలసిన రెవెన్యూ శాఖ అధికారులకు పలువురు తెలిపిన కమీషన్లు తీసుకుని పట్టించుకోలేదని ప్రజల ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ పాలకులను, అధికారులను తప్పుదోవ పట్టించడంతోనే యధేచ్ఛగా అడ్డు అదుపు లేకుండా ఇసుక రవాణా కొనసాగుతుందని గుసగుసలు వినబడుతున్నాయి. ఇసుకాసురులకు



అండదండలు ఒక రెవెన్యూ శాఖ అధికారి కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎవరి వాటాలు వారికి వెళ్లడంతో అంతా గప్‌చుప్ అయిపోతున్నారు. జిల్లాస్థాయి అధికారులు ఇసుక అక్రమ రవాణా పై అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## కొత్త రైతు బజార్ శంకుస్థాపన లో ఆకట్టుకున్నాఉద్యాన ప్రదర్శన

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 03.**

డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడం ఆధ్వర్యంలో ఈ రోజు ఉద్యాన ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మరియు శ్రీ మద్దిపాటి వెంకట్‌రాజు గోపాలపురం ఎమ్మెల్యే, విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.



ప్రదర్శనలో విశ్వవిద్యాలయం విడుదల చేసినటువంటి అరటి, కోకోవా, కొబ్బరి, మిరప రకాలను ప్రదర్శించారు. ఎండు పూలతో తయారైన వివిధ వస్తువులు, విద్యార్థులు రూపొందించిన విలువ ఆధారిత ఉత్పత్తులు మరియు తేనెటీగల ద్వారా తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తులు, చిరు ధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు, వివిధ రకాల పశుగ్రాసాలు ప్రదర్శించబడ్డాయి. అలాగే, విశ్వవిద్యాలయం నుండి విడుదల చేసిన వివిధ ప్రచురణలు (పబ్లికేషన్లు) కూడా ప్రదర్శించబడ్డాయి.

ఈ కార్యక్రమం ద్వారా పాల్గొన్న వారు ఉద్యాన పంటలలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అవకాశాలు, మరియు ఉద్యాన రంగంలో ఆదాయ వృద్ధికి సంబంధించిన పద్ధతులపై అవగాహన పొందారు.

శాస్త్రవేత్తలు ఉద్యాన పంటల ప్రాముఖ్యత, పంటల నిర్వహణ, మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించుకునే మార్గాలను వివరించారు.డాక్టర్. రామానందం, విస్తరణ సంచాలకులు,డాక్టర్. మధుమతి, పరిశోదనా సంచాలకులు వారి ఆధ్వర్యంలో ఉద్యన విశ్వావిద్యాలయం సాంకేతిక పరిజ్ఞానం ను ప్రదర్శనలో ఉంచారు.కార్యక్రమంను కృషి విజ్ఞాన కేంద్రము అధినేత డాక్టర్ పి విజయలక్ష్మి, శాస్త్రవేత్తలు దేవి వరప్రసాద్ రెడ్డి, రేఖ, అర్చన లు నిర్వహించారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ యుగపురుషుడు -మంత్రి వాసంశెట్టి సుభాష్





### తెలుగు వారి కీర్తి ప్రపంచానికి చాటిన ఘనుడు
### ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి

**రామచంద్రపురం, పెన్ పవర్,నవంబర్ 3**

తెలుగు ప్రజల గౌరవం, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్ర పురం నియోజకవర్గంలోని కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సుభాష్ అన్నారు %-%"ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అని విశ్వసించి ప్రజా పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్. ఆయన ఆశయాలు యువతకు దారిదీపమవాలి. పేదల పెన్నిధిగా, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు" అని తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్" అని ప్రశంసించారు.కూటమి సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, "ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నారు" అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీశంకర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంత ప్రజలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# కొమ్ముగూడెం లో ఎన్. ఎస్. ఎస్ యూనిట్ అధ్వర్యం లో మెగా శిబిరం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 03.**
శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 03 నవంబర్ నుండి 09 నవంబర్ 2025 వరకు జరగనున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఈ రోజు కొమ్ముగూడెం గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీమతి వాణి గారు, జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ డీ.వి.వి. సత్యనారాయణ మూర్తి గారు, గ్రామ ఉపాధ్యక్షుడు శ్రీ ఏ. గోపాలకృష్ణ గారు, సర్పంచ్ శ్రీమతి తాడేపల్లి బేబీ గారు, మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటరావు గారు, ఎంపీటీసీ సభ్యులు శ్రీ సుర్పని రామకృష్ణ గారు, గ్రామ పెద్దలు శ్రీ తాడేపల్లి శ్రీను గారు, శ్రీ సుర్పని శ్రీనివాస్ గారు లు ప్రారంభించారు.
ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో భాగంగా కొమ్ముగూడెం గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినందుకు శశి కళాశాల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువతలో విద్య, నైపుణ్యాభివృద్ధి, మరియు ఉపాధి అవగాహన పెంపొందించడం సమాజాభివృద్ధికి కీలకమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పాల్గొని శశి విద్యార్థులను అభినందించారు.
ప్రత్యేక శిబిరం తొలి రోజు సందర్భంగా గ్రామంలో నిరుద్యోగం, నిరక్షరాస్యత, గ్రామ ప్రజల సమస్యలు అనే అంశం పై సర్వే కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్ విద్యార్థులను శశి విద్యా సంస్థల వైస్ చైర్మన్ శ్రీ మేకా నరేంద్ర కృష్ణ గారు, ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి షేక్ సల్మాన్ బాషా అభినందించారు.

# తాడేపల్లిగూడెం లో 2 గంటల పాటు దంచికొట్టిన వర్షం...







**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 03..** మౌందా తుఫాన్ ధాటికి అతలాకుతలం అయిన ఆంధ్ర రాష్ట్రం గత నాల్గు రోజూ గా తేరుకొని టైం కి మళ్ళీ తాడేపల్లిగూడెం లో భారీ ఎత్తున వర్షం కురిసింది. సుమారు 2 గంటల పాటు కురిసిన వర్షానికి రోడ్డు కాలువలగా తలపించేలా ఉన్నాయి. ఒకపక్క వర్షం మరోవైపు పిడుగుల తో పెద్దఎత్తున వర్షం ధాటికి ఉలిక్కిపడ్డారు. ఆ వర్షం కారణంగా రోడ్డు జలమయమయ్యాయి. డ్రైను పొంగిపోర్లి 2 అడుగులతో కాలువలు గా తలపించేటంతో ప్రజలు,వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వర్షం తగ్గన కొన్ని గంటల పాటు రోడ్లు పై ప్రవహిస్తోనేఉన్నాయి.



# పీజీఆర్ఎస్‌కు 571 అర్జీలు





**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 3:**జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో మొత్తం 571 అర్జీలు అందాయి. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ ఎన్.వీవీ. సత్యనారాయణ, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, ఎస్ఎస్ఏ ఏపీవో పి. వేణుగోపాలరావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణి, సీపీవో పి. త్రినాథ్, డీపీవో వి. రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేస్తూ, వాటిపై సత్వర విచారణ జరిపి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.అర్జీలు ప్రధానంగా ౹బియ్యం కార్డుల మంజూరు,కార్డుల్లో పేర్ల మార్పులు, పింఛన్లు,ఉద్యోగ–ఉపాధి అవకాశాలు,ఇళ్ల స్థలాల కేటాయింపు, భూమి వివరాల ఆన్‌లైన్ నమోదు,రీ–సర్వే, ఆక్రమణల తొలగింపు,డ్రెయిన్, కాలువల్లో పూడిక తొలగింపు,పారిశుద్ధ్యం,ఆటో డ్రైవర్ల సేవల మెరుగుదల వంటి అంశాలపై నమోదయ్యాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు హాజరుకాలేని వారు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు.
అర్జీ స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం - విద్యార్థులకు అవగాహన

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 3:**కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ గవర్నమెంట్ వోకేషనల్ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వాడకం, ఈవ్ టీసింగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్%–%1 సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కె. సురేష్, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థులతో మాట్లాడారు.వారు మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ,ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలనీ, జీబ్రా లైన్ లేని ప్రదేశాల్లో రహదారి దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలనీ,ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించ రాదని, వెనుక వైపు లేదా డ్రైవర్ పక్కన కూర్చోకూడదని, బస్సుల్లో ఫుట్‌బోర్డ్ ప్రయాణం చేయరాదని సూచించారు.సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సడన్ డోర్ ఓపెన్ చేయడం వంటి నిర్లక్ష్యాలు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు.అదనంగా మహిళల భద్రత, ఈవ్ టీసింగ్ నిరోధం గురించి కూడా విద్యార్థులకు వివరించారు.సైబర్ నేరాల అవగాహనలో భాగంగా, ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్ మోసాలు,ఆన్లైన్ జాబ్స్/వర్క్స్,డిజిటల్ అరెస్టులు వంటి ప్రమాదాల గురించి వివరించారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో 112, 1930, 1972 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.






# సేవ లోపాన్ని నిర్ధారిస్తూ స్నో మౌంటెన్ హాలీ డే కి రూ.2.16 లక్షలు చెల్లించమని జిల్లా వినియోగదారుల కోర్టు తీర్పు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3:**జిల్లా కంజ్యూమర్ ఫోరం, రాజమహేంద్రవరం %జ.జ%. 124/2024 కేసులో తీర్పు ఇస్తూ ఆపోజిట్ పార్టీ స్నో మౌంటెన్ హాలీ డే వారిని రూ.2,16,124/- లక్షల రూపాయలను పిర్యాదుదారుడి (జి పి ఏ యజమాని) కి చెల్లించమని రాయుడు శ్రీనివాస రాజు, ఇతరులు తీర్పు ఇచ్చారు. వివరాలలోకి వెళ్తే కుసుమ విజయ్ కుమార్, మరో 11 మంది టూర్ ప్లాన్ కోసం డిల్లీ లో ట్రావెల్ ఏజెన్సీ స్నో మౌంటెన్ హాలీ డే ని సంప్రదించగా 11 రాత్రులు, 12 రోజులు పేకేజ్ ఉందని, దానికి మొత్తం బుకింగ్స్ (హెూటల్స్, లోకల్ ట్రాన్స్ పోర్టేషన్, ఫుడ్ ఏకామిడేషన్, హింది, ఇంగ్లిష్ మాట్లాడే డ్రైవర్స్) అంతా కలిపి రూ.2,88,000/- లు అవుతుందని చెప్పారు. అందుకు అంగీకరించిన పై 12 మంది మొత్తం రూ.2,88,000/-లు చెల్లించిన తరువాత, ఇంకనూ 18 శాతం జి ఎస్ టి అని మరల రూ.57,000/-లు చెల్లించమని చెప్పగా, అది కూడా 12 మంది చెల్లించినట్లు తెలిపారు. ఆ తర్వాత కూడా ట్రాన్స్ పోర్టేషన్ కి రూ.2,20,000/- లు డిమాండు చేయగా, ఒప్పందం ప్రకారం అంతా చెల్లించామని, ఆధనంగా చెల్లించలేమని 12 మంది తిరస్కరించి నట్లు తెలిపారు. దాంతో మీరు స్వంతంగా వాహనాలను ఏర్పాటు చేసుకోండని బదులివ్వగా, రూ.1,61,184/- లక్ష లతో ఏర్పాటు చేసుకోగా, డ్రైవర్స్ ఫుడ్, ఏకమిడేషన్ కి మరో రూ. 30,000/-లు ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. టూర్ ప్యాకేజ్ అయిన తరువాత వినియోగదారుల కోర్టు ను సంప్రదించి, న్యాయవాది పల్లా గోపాలకృష్ణ యాదవ్ ద్వారా కంప్లెయింట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ పోర్టేషన్ ఇతర ఖర్చుల నిమిత్తం ఎకామిడేషన్ నిమిత్తం రూ. 30,000/-లు, రూ.1,61,184/-లు, డ్రైవరు ఫుడ్, ఫిర్యాదుదారులకు రూ.25,000/-లు మొత్తంగా కలిపి రూ.2,16,124/-లు 45 రోజులలోపు చెల్లించమని, అలా చెల్లించని యెడల అప్పటినుండి 12 శాతం వడ్డీతో సహ చెల్లించమని ది.31-10-2025న వినియోగదారుల కోర్టు తీర్పు ఇచ్చిన్నట్ తెలిపారు. ఈ వ్యాజ్యం లో న్యాయవాది పల్లా గోపాలకృష్ణ యాదవ్ ని న్యాయవాదులు వి.వై. నాయుడు, వై.గురునాథ్, జె.కోటయ్య, గున్న సత్యనారాయణ, బూషణం, గేదెల వెంకటేశ్వరరావు ఇతర న్యాయవాదులు అభినందించినారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3:** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ వారం జగ్గంపేటకు చెందిన స్వర్గీయ డాక్టర్ గోలి సత్య కృష్ణ జ్ఞాపకార్థం వారి శ్రీమతి గోలి సూర్యకుమారి, కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాలు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, సిద్ధ రామ్ పవన్ కుమార్, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, ఎం.డి కాజా, వెలిశెట్టి బుజ్జి, రీస్ రమణ, నకిరేడ్డి సూర్యావతి, యల్లమిల్లి సీఎం, అల్లు అంజిబాబు, గంటా రమణ, మారిశెట్టి గంగ, చేలికాని హరిగోపాల్, తోట అనిల్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.ఐ

# జగన్ ప్యాలెస్‌లోనే.. చంద్రబాబు ప్రజలతోనే

* మాజీ మంత్రి కన్నబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ



**కాకినాడ,నవంబర్ 3, పెన్ పవర్:**మాజీ మంత్రి కన్నబాబు చేసిన వ్యాఖ్యలపై టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం టిడిపి ఇన్‌చార్జి వర్మ తీవ్రంగా స్పందించారు.జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమం, విపత్తుల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.“కన్నబాబు రామాయణం, భారతం బాగా చెబుతున్నారు కానీ, సీఎంగా జగన్ రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాలి” అని వ్యాఖ్యానించారు.విపత్తుల సమయంలో జగన్ ప్రజల మధ్యకి రారని, “కష్టం వస్తే చంద్రబాబు ఐదు నిమిషాల్లో అక్కడుంటాడు” అని వర్మ పేర్కొన్నారు.“గత టిడిపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన నష్టపరిహారం 20 వేలు, వైసిపి కాలంలో 15 వేలుకి తగ్గింది. ఇప్పుడు చంద్రబాబు తిరిగి 25 వేలు ఇస్తున్నారు,” అని తెలిపారు.అలాగే, వైసిపి ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించకుండా అబద్ధాలు చెప్పిందని, 1788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిందని వివరించారు. మొంథా తుఫాన్ సమయంలో చంద్రబాబు వెంటనే స్పందించి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని, “జగన్ ప్యాలెస్‌లో కూర్చుంటే, చంద్రబాబు రిస్క్ చేసి ఫీల్డ్‌లోకి వస్తాడు” అని వర్మ వ్యాఖ్యానించారు.“ప్రజల కష్టసమయంలో బయటికి వచ్చేవాడే నిజమైన నాయకుడు, అలాంటి నాయకత్వం చంద్రబాబుదే” అని ఆయన స్పష్టం చేశారు.

## గృహిణుల సేవలకు విలువ కట్టలేం - డా. అడ్డాల

కుటుంబ సుఖశాంతికి గృహిణులే ఆధారం -ఐడిఎ కార్యదర్శి వ్యాఖ్యలు



**కాకినాడ, నవంబర్ 3,పెన్ పవర్:**ఇంటి నిర్వహణ, కుటుంబ సుఖశాంతికి గృహిణులే మూలస్థంభమని, వారి సేవలకు ఎప్పటికీ విలువ కట్టలేమని కాకినాడ ఐడిఎ కార్యదర్శి, ప్రముఖ దంతవైద్యుడు డా. అడ్డాల సత్యనారాయణ అన్నారు. రమణయ్యపేటలో కాకినాడ ఐడిఎ, అడబాల ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ గృహిణుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు."గృహిణులు కుటుంబానికి హృదయం లాంటివారు.అందరికీ ప్రేమను పంచుతూ, ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఇల్లంతా ఒకటిగా ఉంచే శక్తి గృహిణుల్లోనే ఉంది," అని డా. అడ్డాల తెలిపారు.ఇంటి పనుల్లో 24 గంటలూ నిమగ్నమై, సమాజ నిర్మాణంలో కొవ్వొత్తిలా కరిగిపోయే గృహిణులు త్యాగానికి ప్రతీకలని అన్నారు.ఇలాంటి మహిళల పట్ల ప్రేమ,గౌరవభావంతో మెలగడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీం మణికర్ణిక ఆర్థిక సహాయం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3:** జగ్గంపేటకు చెందిన మణికర్ణిక టీం సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆపదలో ఉన్న వాళ్లకి లేదనకుండా దాతల సహకారంతో సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన సాయి దత్త అనే బాలుడికి ప్రమాదంలో శరీరం కాలి గాయాలయ్యాయి. ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం మణికర్ణిక యువజన సంఘ సభ్యులు దాతల నుండి విరాళాలను సేకరించారు. సోమవారం చెక్ రూపంలో రూ.55వేలు, నగదు రూపంలో రూ.5వేలు కలిపి మొత్తం రూ.60వేలు బాలుడి తల్లికి మణికర్ణిక టీం వ్యవస్థాపకులు గున్నాబత్తుల పూజా అనూష అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొగలంక శ్రీనివాస్, టీం సభ్యులు స్వామి, రమేష్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలనీలో ప్రజా సమస్యలపై జనసేన నాయకుల పర్యటన



**చింతూరు పెన్ పవర్, నవంబర్ 3:** చింతూరు పంచాయతీ పరిధిలోని మెడికల్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. కాలనీలో తాగునీటి కొరత, వీధి దీపాలు సరిగా పనిచేయకపోవడం వంటి అంశాలను స్థానిక ప్రజలు, జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అధికారులు, మా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు అని వాపోయారు. ప్రజలు తెలిపిన సమస్యలు క్లుప్తంగా విని ఈ సమస్యల పరిష్కార దిశగా సంబంధిత అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి, వాళ్లతో మాట్లాడి సమస్యను పరిష్కార దిశగా, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు తీగల రవి, ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, సీనియర్ నాయకులు పయ్యాల నాగేశ్వరరావు, మల్లిపూడి సతీష్, బాబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## నగర ప్రజలకు సురక్షిత త్రాగునీటి సరఫరా - ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ సూచనలు



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 3:**కాకినాడ నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే అధికా రుల దృష్టికి తీసుకురావాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ సూచించారు.సోమవారం ఉదయం బాహ్య పర్యటనలో భాగంగా ఆయన రామారావుపేట ప్రాంతంలోని కులాయి ద్వారా త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. నీటి సాంద్రతను అక్కడే ల్యాబ్‌లో పరీక్షించి, అనంతరం విక్టోరియా వాటర్ వర్క్స్ ను సందర్శించారు.వాటర్ ల్యాబ్‌లో నాణ్యత పరీక్షా రికార్డులను పరిశీలించిన కమిషనర్, నీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. నగర ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని నిరంతరంగా అందించడమే తమ లక్ష్యమని అన్నారు.ఈ సందర్శనలో వాటర్ వర్క్స్ డి.ఇ. లక్ష్మీనారాయణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 138 జీవో ప్రకారం జీతాలు మంజూరు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం - ఏఐటీయూసీ



**కాకినాడ, నవంబర్ 3 పెన్ పవర్:**సెక్యూరిటీ గార్డులకు 138 జీవో ప్రకారం జీతాలు మంజూరు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ప్రకటించింది. సోమవారం ఉదయం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు కె.వి. రామయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డులకు రూ.18,600 జీతాలు, సి.ఎల్., పండుగ సెలవులు, అదనపు డ్యూటీ వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు దఫా దఫాలుగా ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, ఎం. రాజేంద్ర బాబు, దేగల మధు, పితాని రమణ, కాటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నప్పటి నుండి క్రీడల్లో ప్రతిభ కనబరచాలి-డా.ప్రమోద్ కుమార్




**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 3:**మహిళా వన్డే ప్రపంచ కప్ విజేత భారత్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ తాళ్ళపూడిలోని శ్రీ విజేత హై స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భారత మహిళా క్రికెట్ టీమ్ సభ్యులు ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించి వన్డే కప్ కైవసం చేసుకున్న సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాల అకాడమిక్ ఇంచార్జి కె కరుణ మాట్లాడుతూ భారత మహిళా క్రికెట్ టీమ్ వరల్డ్ కప్ అందుకోవడం మహిళలందరికి గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్ధన్ రాజు, ఆలీ, వెంకట్, విజయ్, గంగారత్నం, సలోమి, సాయి, కిరణ్మయి, చంద్రమాలిక, హేమ, చంద్రిక పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారం- మంత్రి సుభాష్

### రామచంద్రపురంలో 108 మొక్కలు నాటిన మంత్రి





**రామచంద్రపురం, నవంబర్ 3 పెన్ పవర్:**మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారం కావడంతో ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం కార్తీక మాస పర్వదినం సందర్భంగా రామచంద్రపురం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న నందివాడ సత్యనారాయణరావు ఉద్యానవనంలో "శివ సంకల్పం"తో మంత్రి సుభాష్ చేతుల మీదుగా 108 మారేడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో వాతావరణ కాలుష్యం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడం ద్వారా పర్యావరణ రక్షణకు తోడ్పడాలి. నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి" అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, శ్రీ అగస్త్య స్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గణేష్ శర్మ, కంచుమర్తి బాబూరావు, దంగేటి గౌరీశంకర్, కవల నానాజీ, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం 2026 సంవత్సరానికి గాను రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు.

## ఆశ్రమ పాఠశాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలి

### ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్



**రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 3:** ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్యతో, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావుతో అడిషనల్ ఏడిఎం %ఢ% హెచ్ ఓ సరితతో, కొంతమంది ఎంపీడీవోలతో సమావేశం మరియు మరి కొంతమంది ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ పాఠశాలలలో పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు కొరకు ప్రాజెక్టు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలలో, ప్రభుత్వ గురుకులాల పాఠశాలలలో, గిరిజన ఆశ్రమ పాఠశాలలలో దోమలు ప్రబలకుండ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా దోమల అభివృద్ధి చెందకుండా ఫాగింగ్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందజేయుచున్న భోజనాలు ఫుడ్ క్వాలిటీ ఏ విధంగా ఉన్నది పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు టెస్టులు చేసి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పాఠశాలల పరిరక్షించాలని ఆయన అన్నారు. రాజవొమ్మంగి మండలం సంజీవనగర్, జడ్డంగి మిడ్జ్ అయినా స్కూళ్లకు గ్రామసభ నిర్వహించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని స్కూళ్ళు దత్తత తీసుకున్నది ఎంపీడీవోలను ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు ఎర్రం శెట్టి రాజు, సాల్మన్ రాజు, కుమార్, యాదగిరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగుల సేవలో మానవతా దృక్పథం - అబ్దుల్ కరీం ఆదర్శం

విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి





**రామచంద్రపురం, నవంబర్ 3 ,పెన్ పవర్:** రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో రోగులు విశ్రాంతి తీసుకునేందుకు సదుపాయంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పురపాలక సంఘం చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి సోమవారం ప్రారంభించారు.తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ కరీంను వాసంశెట్టి సత్యం, శ్రీదేవి అభినందించారు.సామాజిక సేవలో అబ్దుల్ కరీం చూపిస్తున్న సేవా తపన అందరికీ ఆదర్శమని వారు ప్రశంసించారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ "తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప మనసుకు నిదర్శనం. అబ్దుల్ కరీం గారు చూపిన దారిలో నేటి తరం కూడా ముందుకు సాగాలి" అన్నారు.గతంలో కూడా అబ్దుల్ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధి, ఉర్దూ పాఠశాల భవనం, వంటగది నిర్మాణం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు పొందారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్, గడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపూడి సెయింట్ యూజిన్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం





**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 3:**తాళ్లపూడి సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ (బ్రిట్టో) మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధన దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని అన్నారు. యువతి యువకులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. గ్లోబల్ లీడర్ షిప్ లో యువతదే కీలక పాత్రని, సైన్స్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 9వ తరగతి విద్యార్థి దనిష్ట చేసిన హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్, 6వ తరగతి విదార్థి భవ్యశ్రీ చేసిన పొల్యూషన్, 9వ తరగతి విద్యార్థి చేసిన షర్మిల చేసిన ఎయిర్ పొల్యూషన్, 7వ తరగతి విద్యార్థి లు చేసిన హైడ్రాలిక్ బ్రిడ్జ్, విశ్మాభి జో సాయి చేసిన డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ లను చూపరులను ఆకట్టుకున్నాయి. సైన్స్ ఉపాధ్యాయులు నోవా, పి.బుజ్జిబాబు ఈ ప్రదర్శనలను పర్యవేక్షించారు. ఆదివారం నింగిలోకి ఎల్ వి ఎం త్రీ ఎం ఫైవ్ రాకెట్ విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఆరోన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై చెత్త వేస్తే చర్యలు తప్పవు - కమిషనర్ హెచ్చరిక





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 3:**కాకినాడ నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్, సోమవారం 12వ మరియు 14వ సర్కిల్ పరిధిలోని కర్ణం గారు సెంటర్, ఒంటి మామిడి సెంటర్ ప్రాంతాల్లో శుభ్రత పనులను పరిశీలించారు. పర్యటనలో భాగంగా ఒంటిమామిడి జంక్షన్ వద్ద కొందరు హోటల్ యజమానులు, అపార్ట్‌మెంట్ వాసులు రోడ్డుపై చెత్త వేస్తున్నారని శానిటేషన్ సిబ్బంది కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.
దీనిపై కమిషనర్ తీవ్రంగా స్పందిస్తూ "చెత్తను పారిశుద్ధ్య కార్మికులకే ఇవ్వాలి, రోడ్డు మీద వేస్తే కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. అలాగే సంబంధిత హోటల్ యజమానులు, అపార్ట్‌మెంట్ వాసులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వ్యతిరేకంగా వైసిపి సంతకాల సేకరణ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3:** జగ్గంపేట వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్యన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), జిల్లా పబ్లిసిటీ విభాగం రావుల స్వామి, గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ సూరిబాబు, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రావుల సురేష్ కుమార్, బండి నాగేశ్వరరావు, లింగంశెట్టి వీరబాబు, కళ్యాణం కిషోర్, ఆచంట అప్పన్న, మొగిలి శ్రీను, సాధన శివయ్య, అడప దుర్గయ్య, బండి శంకరయ్య, మొగిలి సత్తిబాబు, చనిబోయిన కృష్ణ, కొండ రాంబాబు, గుర్రాల నాగరాజు, గుర్రాల మైడియా, గుర్రాల సత్యనారాయణ, రాంబాబు, లింగంశెట్టి వీరబాబు, లింగం శెట్టి సంజయ్, చిటికెడు సత్తిబాబు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ధాటికి 330 ఎకరాలకు నష్టం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3:** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ధాటికి జగ్గంపేట మండలంలో 330 ఎకరాల పంటకు నష్టం వాటిల్లింది. దీనిపై సోమవారం జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి ఎస్.నరసింహంను పెన్ పవర్ ప్రతినిధి వివరణ కోరారు. ఆయన మాట్లాడుతూ జగ్గంపేట మండలంలో 330 ఎకరాలకు నష్టం వాటిల్లిందని అందులో 320 ఎకరాల వరి, పది ఎకరాల్లో మొక్కజొన్నకు నష్టం కలిగిందన్నారు. 247 మంది రైతులు నష్టపోయారన్నారు. తుఫాన్ నష్టంపై పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి రెండు రోజుల క్రితమే ఉన్నత స్థాయి అధికారులకు నివేదించామన్నారు. పంటల్లోకి చేరిన నీటిని బయటకు పంపాలని, పంటలకు మరింత నష్టం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించామని వ్యవసాయ అధికారి నరసింహం తెలియజేశారు.

# యువకుడిని హత్య చేసిన వ్యక్తి అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3**: గండేపల్లి మండలం యర్రంపాలెంలో పబ్జి ఆడుకుంటున్న యువకుడిని చంపిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు జగ్గంపేట సిఐ వైఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. గత నెల 31న రాత్రి సమయంలో బుంగ బాబ్జీ, విజ్జన చందు కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఇంటి వద్ద ఫోన్ లో పబ్జి గేమ్ ఆడుకుంటుండగా కాకర చిన్నీ అనే అతను వచ్చి మీరు వెళ్లిపోండి అనడంతో గొడవ జరిగి కాకర చిన్ని క్షణికావేశంతో బుంగ బాబ్జీని కత్తితో మెడపై నరకగా బుంగ బాబ్జీని పెద్దాపురం ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళే దారిలో చనిపోయాడు. సోమవారం నిందితుడు కాకర చిన్నిను పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజులు రిమాండ్ విధించి సబ్ జైలుకు తరలించారు. క్షణికావేశంతో భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని జగ్గంపేట సీఐ వైఆర్ కె హెచ్చరించారు.

# మత్స్య గుండం లో పోలీసుల నడుమ కార్తీక శోభ..



- పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసిన సి ఐ సన్యాసి నాయుడు మరియు ఎస్ఐ సూర్యనారాయ

**పెన్ పవర్ హుకుంపేట. నవంబర్ 03:** కార్తీక పౌర్ణమి సందర్బంగా జిల్లా ఎస్పీ అదేశాల మేరకు ప్రముఖ శివాలయ క్షేత్రం మత్స్య గుండం లో పటిష్ట భద్రత కల్పిస్తున్నామని హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ సూర్య నారాయణ అన్నారు, సోమవారం మత్స్య లింగేశ్వరా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, వారికీ ఆలయ అర్చకులు స్వామి తీర్ధ ప్రసాదాలు అందజేశారు, దేవాలయానికి వచ్చే భక్తుల ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీ దృష్ట్యా ఐదు గురు సివిల్ కానిస్టేబుల్లు, ఇద్దరు సచివాలయం మహిళ పోలీస్ లను దేవాలయం వద్ద ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు, ఎటువంటి అవాంఛనీయ చర్యలు జరగకుండా ఉండేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, సూర్య నారాయణ నాయుడు,మత్స్య కొండ బాబు, గోపాల పాత్రుడు, రామ్ బాబు నాయుడు, బాలయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎత్తైనవంతెన బ్రిడ్జినిర్మాణం వెంటనేచేపట్టాలి





**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.3:**మండలంలోనిఅన్నవరం వంతెనబ్రిడ్జి వద్ద సోమవారం మండలప్రజలు వాహనదారులు ఆటోలడైవర్లు,నిరసనదీక్ష స్వచ్ఛందంగా చేశారు.గతనాలుగుసంవత్సరాలనుండినల పై గ్రామాలప్రజలు తిరిగేరహదారిపైవంతెనబ్రిడ్జి కూలిపోవ డంతోరాకపోకలు నిలిచిపోయా యి.ప్రజలువాగుద్వారా అవతలకు ఇవతల కుదాటుతూనానాఇబ్బందులుపడు తూవారివారి గృహాలకు చేరుకుంటు న్నారు. ప్రభుత్వ యంత్రాగం హామీలతో కాలం గడుపు తూనేఉన్నదని, వాహనదారులుఆవేదనవ్యక్తం చేశారు.మండలం లోబారీ వర్షాలు పడివాగులు ఉప్పొంగితే అత్యవసర పరిస్థితులలోవైద్యశాలకువెళ్లేమార్గం లేక అమాయక ప్రజలుప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయ ని,సంబందిత అధికారులకు తెలిపారు.వంతెనబ్రిడ్జి సమస్యను మండలనాయ కులుపలుమార్లుచింతూ రుఐ.టి.డి.ఏ పి.ఓ.కు వినతిపత్రాలు ఇచ్చారు.ఈ సమస్యపరిష్కారం కాలేదు.40 గ్రామాల ప్రజలు అన్నవరం బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున చేశారు.సంబంధిత అధికారులు నాయకులను వాహనదారులను చెదరగొట్టే ప్రయత్నంచేశారు.మండలప్రజలు చిం తూరు ఐ.టి.డి.ఏ.పి.ఓ.వచ్చి సమస్యకు పరిస్కా రంచేసేవరకుధర్నాకార్యక్రమం విరమించేదిలేదని, ప్రధానరహదారిపైఅడంగాకూ ర్చుని,వంతెనబ్రిడ్జి నిర్మాణంచేపట్టాలని,నినాదాలు చేశారు.

# ఓటర్ జాబితా అవకతవకలపై కాంగ్రెస్ ఉద్యమం

- సంతకాల పుస్తకాలను పల్లం రాజుకు అందజేసిన ధర్నాలకోట శ్రీను



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 03 :**
ఓటర్ జాబితాలో జరుగుతున్న అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లాలో ఘనంగా ముగిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి సేకరించిన సంతకాల పుస్తకాలను ఈరోజు కాకినాడలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి ఎం.ఎం. పల్లం రాజుకి కాంగ్రెస్ నేతలు అందజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం తరఫున ఇన్‌చార్జ్ నీరుకొండ సత్యనారాయణ నేతృత్వంలో నిర్వహించిన సంతకాల సేకరణలో ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. మొత్తం 10,200 మంది ఓటర్లు తమ సంతకాలు చేసి ఓటర్ జాబితాలో జరుగుతున్న అవకతవకలపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నుండి సేకరించిన సంతకాల పుస్తకాన్ని పీసీసీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ధరణాలకోట శ్రీను పల్లం రాజుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి, జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లం రాజు మాట్లాడుతూ "ఓటర్ జాబితా అవకతవకలు ప్రజాస్వామ్యానికి ముప్పు. కాంగ్రెస్ పార్టీ ఈ అవినీతిని తేలిగ్గా తీసుకోదు. సేకరించిన సంతకాలను ఏఐసీసీకి పంపి కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం," అని స్పష్టం చేశారు.

# అన్న క్యాంటీన్‌లో పరిశుభ్రత లేమిపై కమిషనర్ ఆగ్రహం





**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 3:**కాకినాడలోని అన్నమఘాటి సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్ ను కమిషనర్ కేటీ సుధాకర్ ఆకస్మికంగా పరిశీలించారు. క్యాంటీన్ హాలులో డైనింగ్ టేబుల్స్ దుమ్ముతో ఉండటం, పరిశుభ్రత లోపించడం గమనించిన కమిషనర్ సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు"క్యాంటీన్ తెరవకముందు టేబుల్స్ శుభ్రంగా ఉంచాలి. పరిశుభ్రతతోనే ప్రజా సేవకు అర్థం వస్తుంది," అని ఆయన సిబ్బందిని హెచ్చరించారు.ప్రజలతో మాట్లాడుతూ భోజన నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భోజనంలోని కూరల రుచి బాగాలేదని పలువురు ఫిర్యాదు చేయగా "వెంటనే చర్యలు తీసుకుంటాం," అని కమిషనర్ భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలు కమిషనర్‌తో పాల్గొన్నారు.

## అంబేద్కర్-జగజ్జీవన్‌రావు విగ్రహాలకు పాలాభిషేకం

సమానత్వం- స్వాభిమానం కోసం ప్రేరణగా మహనీయులు





**కాజులూరు, ,నవంబర్ 3 ,పెన్ పవర్:**కాజులూరు మండలంలోని కుయ్యేరు గ్రామంలో దళితులు సామాజిక ఐక్యతకు ప్రతీకగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు విగ్రహాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.బాబు జగజ్జీవన్ రావు విగ్రహం ఏర్పాటు చేసి నేటికి 15 ఏళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని దళితులు కలసికట్టుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, అనంతరం బాబు జగజ్జీవన్‌రావు విగ్రహానికీ పుష్పాంజలి సమర్పించారు.తరువాత గ్రామంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద యువత, మహిళలు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా దళిత మేధావులు మాట్లాడుతూ, "భారత దళితులందరికీ అంబేద్కర్, జగజ్జీవన్‌రావులు రెండు కళ్ల వంటివారు. ఒకరు హక్కుల కోసం రాజ్యాంగాన్ని రాసి దిశా నిర్దేశం చేశారుబీ మరొకరు కార్మికుల, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి జీవితాంతం పోరాడారు" అని పేర్కొన్నారు.సమావేశంలో యువకులు "బాబా అంబేద్కరా %-% మన భారత భాస్కరా" అంటూ సామాజిక చైతన్య గీతాలు ఆలపించి, ఆత్మగౌరవ స్ఫూర్తిని మళ్లీ నింపారు.గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు టి.జాను, టి.ప్రసాద్ , ఎం.శ్రీను.పండుమాస్టర్,టి.ఇస్రాయేలు,ఎం పాపయ్య, ఎం.చిట్టి రాజు.రాంబాబు. జోజి. మేకల శ్రీనివాసు ,పందిరి శ్రీనివాసు, మహిళలు పాల్గొన్నారు.

## 40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 3 :**సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ గ్రామ శివారులో నుంచి అక్రమంగా కోరుకొండతరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనాన్ని తలారి వీరబాబు వర రత్నరాజు ను పోలిసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఎమ్ నాగలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు టన్నుల రేషన్ బియ్యం పోలీసులు పట్టుకొని సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పట్టుకున్నా రేషన్ బియ్యం 40 బస్తాల్లో రెండు వేలకేజీలు ఉన్నాయని అన్నారు. ముగ్గళ్ళ తదితర గ్రామాల్లో బియ్యాన్ని సేకరించి బొలెరో వాహనంలో కోరుకొండ ఇటుక బట్టీల కూలీలకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు అని అన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం కిలో 46 రూపాయలు అని తెలిపారు. ప్రజా ఆరోగ్యం కోసం ప్రతీ 50కేజీల బియ్యంలో ఒక కిలోకెర్నల్ కలుపుతారు అని అది ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. రేషన్ బియ్యం పై ఉన్న అపోహాలను తొలగించుకొని ప్రతి ఒక లబ్ధిదారుడు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3 :**తూర్పు గోదావరి జిల్లాలో జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం బొమ్మూరు కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా నీటి ,పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జల జీవన్ మిషన్ పనులు, సింగిల్ విలేజ్ స్కీమ్‌లు, సీపీడబ్ల్యూఎస్ పథకాలు, చేతి పంపుల నిర్వహణ, స్వచ్ఛ భారత్ మిషన్ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలనీ స్పష్టం చేశారు. జిల్లాలో జల జీవన్ మిషన్ కింద మొత్తం రూ. 2,315 కోట్లతో 1168 పనులు మంజూరయ్యాయని, అందులో రూ. 1938 కోట్ల అంచనా వ్యయంతో 731 పనులు ప్రారంభమ య్యాయని, వాటిలో 541 పనులు పూర్తయ్యాయని, 190 పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. 2026 మార్చి నాటికి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కింద జిల్లాలో 981 వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు మంజూరవ్వగా, 515 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. మొదటి విడతలో 224 గ్రామ సచివాలయాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు ఒక్కో యూనిట్‌కు రూ. 3 లక్షల వ్యయంతో మంజూరవ్వగా, వాటిలో 177 నిర్మాణాలు పూర్త య్యాయని తెలిపారు. రెండవ విడతలో పర్యాటక ప్రాంతాలు, సామాజిక సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో 237 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు మంజూరయ్యాయని, 20 యూనిట్లు ప్రారంభమయ్యాయని చెప్పారు.

కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో ఫీకల్ స్లజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కోసం ఎకర స్థలం గుర్తించామని, డిపిఆర్ తయారీ దశలో ఉందని చెప్పారు. రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ సమా వేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. గిరి, పీడీ డిఆర్డిఏ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ జి.ఎస్. రాంగోపాల్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య పాఠశాలల రాష్ట్రస్థాయి ఉద్భవ్2025 కళా ఉత్సవం ప్రారంభం





**గంగవరం/ మారేడుమిల్లి/,రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 3 :-** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల రాష్ట్రస్థాయి ఉద్భవ్ – 2025 కళా ఉత్సవ్ ఘనంగా ప్రారంభించడం జరిగిందని గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉద్భవ్ – 2025 కల్చరల్ అండ్ లిటరరీ పెస్ట్ , కళా ఉత్సవ్ కార్యక్రమానికి గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.యస్ ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీలు మధుసూదన్ వర్మ, కిషోర్ బాబు, మారేడుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు కుమారి సార్ల లలిత కుమారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సరిత, తహసిల్దార్ పి. బాలాజీ,ఎంపీడీవో కిషోర్, వైస్ ఎంపీపీ ఎల్. రవికుమార్, సర్పంచ్ కొండ. జాకోబ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కల్చరల్ ప్రోగ్రామ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి ఉద్భవ్ 2025 ఆరోవ మోడల్ రెసిడెన్సి పాఠశాలల ఉత్సవాలు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మొత్తం 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కలవని ఆయన అన్నారు. ఈ ఉత్సవానికి బాలురు 346 మంది, బాలికలు 634 మంది మొత్తం 980 మంది 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఈ ఉత్సవాలకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇతర సిబ్బంది 300 మంది రావడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఈ ఆర్ ఎం ఎస్ ఉత్సవాలు జరగడం గిరిజన బాలబాలికలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి చదువే మన తలరాతలను మార్చేస్తుందని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రానున్న రోజుల్లో మీ మీ గ్రామాలలో ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న బాలబాలికలు పెద్దపెద్ద స్టేజిలలో మీ యొక్క ప్రతిభను కనబరుచుకునే విధంగా ఈ ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని విద్యను నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎప్పటికప్పుడు చదువుకుంటే ఈజీగా చదువు నేర్చుకోవచ్చని ఆయన అన్నారు. మీకు నచ్చిన కల్చరల్ ప్రోగ్రామ్స్ నేర్చుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. డిప్యూటీ సెక్రెటరీ మధుసూదన్ వర్మ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం మన రాష్ట్రంలో 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విశేషమని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థులు పేదరికం నుండి బయటికి రావాలంటే విద్య ఒక్కటే ముఖ్యమైన మార్గమని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని రుజువు చేసుకునే విధంగా ఈ ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. డిప్యూటీ జాయింట్ సెక్రెటరీ ఎం. జి. కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటే మంచి జీవితం ఉంటుందని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నెట్ కన్సల్టెంట్ జి.కృష్ణారావు మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సంబంధించిన విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో 725 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరుకు ప్రతిపాదించగా ముందుగా 473 పాఠశాలలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా మన రాష్ట్రంలో 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి ప్రస్తుతం పని చేయుచున్నావని ఆయన అన్నారు. భారతదేశంలో విద్యనందించడంలో మూడో స్థానంలో ఈ ఆర్ ఎం ఎస్ పాఠశాలలు ఉన్నవని ఆయన తెలిపారు. టాటా మోటార్ సంస్థలలో వివిధ రకాలైన ఉద్యోగాలు ఏర్పాటు చేసే విధంగా ఈ ఆర్ ఎం ఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ప్రస్తుతం 1200 మందికి శిక్షణ ఇస్తున్నామని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్, డాక్టర్లు చదువుల కోసం 40 మంది విద్యార్థులకు చింతపల్లిలో



కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ గిరిజన తెగలకు సంబంధించిన సాంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకునే విధంగా గిరిజనులందరూ రానున్న తరాల వారికి తెలియపరచాలని ఆయన అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మొత్తం ఇంగ్లీష్ మీడియం లోనే ఉంటుందని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించుకునేందుకు ఈ ఆర్ ఎం ఎస్ పాఠశాలలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. వైస్ ఎంపీపీ ఎల్. రవికుమార్, సర్పంచ్ కొండ జాకోబ్, తహసిల్దార్ పీ బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, అడిషనల్ డిఎం %డ% హెచ్ ఓ డాక్టర్ సరిత, ఈఆర్ఎంఎస్ ప్రిన్సిపాల్ లు కల్చరల్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన అందరికీ సాల్వాలతో మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ సాలువాలతో మెమొంట్లతో సత్కరించడం జరిగింది. సెక్రటరీ టూ గవర్నమెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ , జి ఓ ఏపీ %డ% చైర్మన్ ఈఎంఆర్ఎస్ సొసైటీ, ఏం మల్లికార్జున నాయక్,

సెక్రటరీ ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ %డ% స్టేట్ ఈఎంఆర్ఎస్ సొసైటీ ఎం.గౌతమి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ , రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. స్మరన్ రాజ్ వారి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. మొదటిరోజు మొత్తం 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో కల్చరల్ ప్రోగ్రామ్ను ఏర్పాటు చేయడం

## బూరుగుపూడి గ్రామంలో వైయస్సార్సీపి కోటి సంతకాల సేకరణ..

మహిళతో వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం- రచ్చబండ కోటి సంతకాలు సేకరణ..

జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ..







**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 3:** మండల కేంద్రమైన బూరుగుపూడి గ్రామంలో వైయస్సార్ సిపి నాయకులు జిల్లా మాజీ వ్యవసాయ శాఖ మండలి సభ్యులు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. సోమవారం సాయంత్రం మహిళలతో వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం రామాలయం సెంటర్ వద్ద వైస్సార్సీపీ కోటి సంతకాలు – ప్రజా ఉద్యమం కార్యక్రమం లో ప్రజల నుండి సంతకాలు సేకరించి కుటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయవద్దని ప్రభుత్వ పరంగానే ఉండాలని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి ర్యాలీగా కోటి సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేసుల పోసియ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు పిట్టాకృష్ణ,మునిసిబు,చోంగవెంకన్న,వానాకాలపు సుబ్బారావు మరియు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ఆయుధ కర్మాగారం పచ్చని పొలాల్లో వద్దు



**,జీలుగుమిల్లి , పెన్ పవర్, నవంబర్ 3:** వంకావారిగూడెం పంచాయతీలో నిర్మించబోవు నేవీ ఆయుధ కర్మాగారన్ని పచ్చని పంట భూముల్లో నిర్మించవద్దని, వేరే ఎక్కడైనా ఖాళీ భూముల్లో నిర్మించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ కేంద్ర కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆయుధ కర్మాగారం నిర్మాణం చేపట్టబోయే కొత్త చీమల వారి గూడెం, మడకం వారి గూడెం, దాట్ల వారి గూడెం గ్రామాల్లో వామపక్షాల ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుధ కర్మాగార నిర్మాణంలో సొంత ప్రయోజనం తప్ప మరొకటి లేదని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆయుధ డిపో నిర్మాణం ఎందుకు వద్దన్నారు, ఇప్పుడు ఎందుకు కావాలంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మించిన ఇళ్లల్లో నేటికీ మౌలిక వసతులు అత్యంత దారుణంగా ఉన్నాయని విమర్శించారు. ఆయుధ డిపో నిర్మాణంలో ప్రభుత్వాలు నిర్ణయం కుదరదని, అంతిమంగా గిరిజన చట్టాల ప్రకారం 1/70 చట్టం, పీసా చట్టం తీర్మానాలదే నిర్ణయం అన్నారు. గిరిజనులకు మోసపూరితమైన మాటలు చెప్పవద్దని అన్నారు. ఇక్కడి గిరిజనులు ఆత్మగౌరవన్ని దెబ్బతీయొద్దని అన్నారు. ఈ డిపో నిర్మాణం వల్ల గిరిజనులు అంత కూలీలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుధం డిపో నిర్మాణం

నిలుపుదల కోసం గిరిజనులు అంతా సంఘటితంగా ఉండాలని, మీ వెనుక కమ్యూనిస్టులు ఉన్నారని గుర్తుంచుకోవాలని, మీకు ఈ విషయంలో పూర్తి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎంఎస్ నాగరాజు, కారం రాఘవన్న, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు హరినాథ్, ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు కారం ధారయ్య, కొప్పుల నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు,తెల్లం రామకృష్ణ, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ తగరం బాబూరావు గిరిజనులు పాల్గొన్నారు.

## నన్నయ విశ్వవిద్యాలయం నూతన భవనం నిర్మాణానికి వీసీ శంకుస్థాపన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 3 :**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పీఎం ఉష (రుస) పథకం నిధులతో నిర్మించనున్న నూతన భవనానికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ శంకుస్థాపన చేశారు. సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బాయ్స్ హాస్టల్ ఎదురుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీసీ వివరాలను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం పీఎం ఉష పథకం లో భాగంగా రూ. 9.35 కోట్ల అంచనా వ్యయంతో సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. 8 తరగతి గదులు, ఆక్వాకల్చర్, ఫుడ్ సైన్స్, జియాలజీ, మూక్ స్టూడియో, ఏఆర్,విఆర్ ల్యాబ్ మొదలైన ప్రయోగశాలలతో జి ప్లస్ టు భవన నిర్మాణం జరుగుతుందన్నారు. త్వరిత గతిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ఆర్ అండ్ బి సూపరింటెండింగ్ ఇంజనీర్ కాంతు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, యూనివర్సిటీ ఇంజినీర్స్, విశ్వవిద్యాలయ అధికారులు, కాంట్రాక్టర్ శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# తారకేశ్వర స్వామికి బలరాముడు రుద్రాభిషేకం..







* గాదరాడ ఓం శివశక్తి పీఠం నందు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ..
* కుటుంబ సమేతంగా ఆలయంలో రుద్రాభిషేకం,గణపతి హెూమం, రుద్ర హెూమం..

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 3:** గాదరాడ ఓం శివశక్తి పీఠము నందు తారకేశ్వర స్వామి వారికి బలరాముడు రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబ సమేతంగా లోక కళ్యాణార్థం రాజానగరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో భూలోకంలో కైలాస వైకుంఠ మహాశక్తి యాభై నాలుగు దేవాలయల విశిష్ట క్షేత్రం ఓం శివశక్తి పీఠం గాదరాడ నందు అత్యంత వైభవంగా రుద్రాభిషేకం,గణపతి హెూమం,రుద్ర హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అల్లుడు తోట పవన్ కుమార్ దంపతులు మనవరాలు హెూమంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు విచ్చేసి ఈ మహాక్రతువుని తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

# బిషప్ డా.గెడ్డం విలియమ్స్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 3:**మొంథా తుఫాను నేపథ్యంలో చేపలు వేటకు వెళ్లే అగ్నికుల క్షత్రియులు తుఫాన్ లో పనులు కోల్పోయిన 1330 మందిని కొవ్వూరు నియోజక వర్గంలో గుర్తించటం జరిగిందని, వారి అందరికి ప్రభుత్వం నుండి 50 కేజీల బియ్యంతో పాటు నిత్యావసరాలు అందిస్తున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలంలో మొత్తం 9 ఇళ్లు తుఫాన్ కు పాడైనాయని, వారికి ప్రభుత్వ సేవలతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా ముందుకు వచ్చి, వారి దాతృత్వాన్ని కనబరుస్తున్నారని అన్నారు. వారిలో పోచవరం గ్రామానికి చెందిన బిషప్ డా.గెడ్డం విలియమ్స్, ఇఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఒకరని, వారి ద్వారా తాళ్లపూడి మండలంలో తుఫాన్ లో ఇళ్ళు పడిపోయిన వారికి చిరు సాయంగా ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. అదేవిధంగా తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి, అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి ని అందచేశారు. పి4 క్రింద పలు పేద కుటుంబాలకు సహాయంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగం పంచుకుంటూన్నారని విలియమ్స్ ని, ఆయన కుమారుడు ట్రస్ట్ ఛైర్మన్ నాని బాబును ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గంటా కృష్ణ, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, గెడ్డం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ సమయంలో మార్కెటింగ్ ఉద్యోగుల సేవలు అభినందనీయం..

జిల్లా మార్కెటింగ్ అధికారిణి విశాలాక్షి.



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 3,** మొంథా తుపాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదురైన సమయంలో జిల్లాలోని మార్కెటింగ్ కమిటీల ఉద్యోగులు, సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మార్కెటింగ్ శాఖాధికారిణి కె.ఎస్.వి. విశాలాక్షి అన్నారు.తుపాన్ బాధితులకు ప్రభుత్వం సమకూర్చిన ఉల్లిపాయలు, బంగాళాదుంపలు అందించటంలో ఉద్యోగులు, సిబ్బంది రేయింబవళ్లు శ్రమించారని తెలిపారు. మార్కెట్ కమిటీల కార్యదర్శుల నుంచి కిందిస్థాయి యార్డు అసిస్టెంట్ల వరకు అందరూ కలిసికట్టుగా పని చేశారన్నారు.అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసు అధ్యక్షతన సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తుఫాన్ బాధితులకు సిబ్బంది సహకారంతో ఉత్తమ సేవ లు అందించిన విశాలాక్షితో పాటు కార్యదర్శి ఐ.రమేష్ ను ఛైర్మన్ శ్రీనివాసు, వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు సత్కరించారు. ఛైర్మన్ శ్రీనివాసు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పరిధిలోని ముక్తేశ్వరంలో ఉన్న భూమిలో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపేందుకు తీర్మానం చేశామన్నారు. అంబాజీపేట మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని,పాలకవర్గ సభ్యులు కోరిక మేరకు గ్రామాల్లో లింకురోడ్ల నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు మట్టపర్తి సోమేశ్వరరావు, మేడిశెట్టి మంగతాయారు, మోర్త వీర వెంకట సత్యనారాయణ, గంధం వెంకటేశ్వరరావు దుర్గా శ్రీనివాసరావు, సహాయకార్యదర్శి వి. రామకృష్ణ, యుడిసీ ప్రశాంతకుమార్, కమిటీ పర్యవేక్షకులు శేషు, పరశురాముడు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు తుఫాను సాయం..



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 3:**మొంథా తుఫాన్ ప్రభావంతో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుందని, దీనిలో భాగంగా ప్రభుత్వం సమకూర్చిన నిత్యావసర సరుకులను బాధిత కుటుంబాలకు అందిస్తున్నామని కూటమి శ్రేణులు అన్నారు. అంబాజీపేటలో దొమ్మేటి ఏడుకొండలు రేషన్ డిపో వద్ద ఐదుగురు చేనేత కార్మిక కుటుంబాలకు 50 కేజీల బియ్యం, కందిపప్పు, ఆయిల్, పొటాటో,ఉల్లిపాయలు కేజీ కేజీ చొప్పున బాధితులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,

సొసైటీ ఛైర్మన్ అరిగెల సూరిబాబు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, నాయకులు కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు,సూదాబత్తుల రాము, కత్తుల బాబులు, గుత్తుల రామకృష్ణ,వీఆర్వోలు జి.వి.రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కోరుకొండ హరే రామ ఆలయంలో అన్నదానం..



నెలరోజులు భారీ అన్నదానం..

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 3:** మండల కేంద్రమైన కోరుకొండ హరే రామ ఆలయం వద్ద కార్తీక మాసం నెల రోజులు భారీ అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమానికి కోరుకొండ చుట్టుపక్కల నలుమూలల నుండి భక్తులు, స్వాములు భారీగా ఆలయ వద్ద అన్నదానం స్వీకరించారు.

# “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” లో జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐ పి ఎస్



**అమలాపురం రూరల్, పెన్ పవర్, నవంబర్ 03:** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐ పి ఎస్

జిల్లాలో వివిధ ప్రాంతాల నుండివచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించిత్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 40 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐ పి ఎస్ కి మరియు అడిషనల్ ఎస్ పి శ్రీ పి వి ఆర్ పి బి ప్రసాద్ విన్నవించుకున్నారు.

# హై స్కూల్ టీచర్స్ కు పది కుర్చీలు బహుకరణ..

పూర్వపు విద్యార్థులు సాయి మణికంఠ, సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగ టీచర్స్ బహుకరణ..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 3:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో హై స్కూల్ టీచర్స్ కు పది కుర్చీలు పూర్వ విద్యార్థులు సాయి మణికంఠ, సుబ్రహ్మణ్యం జన్మదిన సందర్భంగా సాయి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో టీచర్స్ కు బహుకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓల్డ్ స్కూల్ విద్యార్థులు వారి జన్మదిన సందర్భంగా పది కుర్చీలు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని విద్యార్థులను అభినందించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్స్ పంచి టీచర్స్ ఆశీర్వాదం సాయి మణికంఠ, సుబ్రహ్మణ్యం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశన సురేష్,పోలేపల్లి మురళి, పందుల సాయి, కేశన కిట్టయ్య, పుప్పాల సాయి, పందుల ఆది, పిల్లా స్వామి, గుడేల కిరణ్,కేశన సూర్య మణికంఠ, కట్టా సూర్య, వానపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోటిపల్లి.. నరసాపురం రైల్వే లైన్ స్థలాల సేకరణ లో ఇబ్బందులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, నవంబర్ 03:** అమలాపురం మండలం నుండి చిందాడగరువు మరియు పేరూరు వరకు 519/1..519/3.520/1 సర్వే నెంబర్లలో ఉన్న భూమి రైల్వే మార్గ సరిహద్దుల నుండి మినహాయింపు ఇవ్వాలని అమలాపురం పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది వి.రమేష్ చంద్ర వర్మ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.. అలాగే అదే ప్రాంతంలో ఉన్న మంచినీళ్ల ట్యాంక్ ద్వారా 10 గ్రామాల ప్రజలకు నీరు అందించుతుందని. ట్యాంకు కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని అర్జీలో పేర్కొన్నారు. జాతీయ షెడ్యూల్ కులాలకు కులాల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వర్మ తెలిపారు.

అర్జీ కి స్పందించిన ఆర్డీవో కే మాధవి సమాధానం ఇస్తూ సమస్యను గుంటూరు అరండల్ పేట రైల్వే శాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కొందరు వ్యక్తులు గౌరవ హైకోర్టులో పిల్ వేయడం జరిగిందని. ప్రస్తుతం హైకోర్టులో విచారణలో ఉందని ఆమె తెలిపారు...

# మల్లవరం శివాలయంలో హుండీల చోరీ



**గోకవరం, పెన్ పవర్, నవంబరు 03 :** మండలంలోని మల్లవరం గ్రామంలోని శ్రీ ఉమా మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు .దీనిపై ఆలయ వైస్ ఛైర్మన్ పల్లెల పెంటయ్య సోమవారం స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.సోమవారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు సాయిశర్మ ఆలయ తలుపులు తెరవగా హుండీలు చోరీ జరిగినట్లు తెలుసుకుని తనకు తెలియపరచగా గ్రామపెద్దలతో కలిసి ఆలయంలోకి వెళ్లి చూడగా దుండగులు ఆలయంలో ఉన్న ఉప ఆలయాలైన శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లోని హుండీలను పగులగొట్టి సొమ్మును, శివాలయంలోని మరొక హుండీని దొంగిలించినట్లు తెలుసుకుని గ్రామస్తులతో కలిసి వెతకగా హుండీ స్థానిక శ్మశాన వాటికలో కనిపించిందని దొంగిలించబడిన హుండీ సొమ్ము సుమారు ఏభై వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పెంటయ్య కోరారు.

# ర్యాలిలో భక్తుల సందోహం - కార్తీక సోమవారం సందర్భంగా ఉత్సవ వాతావరణం







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 3**
కార్తీకమాసం భక్తి పరవశంతో సాగుతోంది. మండలంలోని ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానం లో సోమవారం భక్తుల సందోహం వెల్లివిరిసింది.
వేకువజామునే భక్తులు గంగాస్నానాలు చేసి, జపతపాలతో స్వామివారి ఆలయానికి తరలివచ్చారు. "హర హర మహాదేవా" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పాలు, బెల్లం, నెయ్యి, తైలంతో స్వామివారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, దీపారాధనలు నిర్వహించారు.
పూజా కార్యక్రమాల అనంతరం మహా హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆలయం లో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, భక్తులు క్రమబద్ధంగా స్వామివారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ యువకులు, స్వచ్ఛంద సేవకులు భక్తులకు సాయం చేశారు. మహిళా భక్తులు దీపారాధనలో పాల్గొని కార్తీక సోమవార పుణ్యఫలం పొందారు. సాయంత్రం వరకు భక్తుల రాక కొనసాగి, ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.
భక్తులు మాట్లాడుతూ ు
"ప్రతి కార్తీక సోమవారం ఉమా కమండలేశ్వర స్వామివారిని దర్శించుకోవడం శుభఫలం కలిగిస్తుందనే నమ్మకం ఉంది. కుటుంబ సుఖశాంతులకై ప్రతి ఏడాది తప్పక వస్తాం" అని తెలిపారు.

# కడియపుసావరం గ్రామంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్,నవంబర్ 3** :రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలంలోని కడియపుసావరం గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు అధ్యక్షతన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ హాజ రయ్యారు.జిల్లా అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, పేదవాడు ఉచితంగా చదువుకోడానికి చంద్రబాబు ప్రభుత్వం అడ్డంకులు వేస్తుందన్నారు. పేద ప్రజలు ఉన్నత విద్య అభ్యసించాలని జగన్మోహన్ రెడ్డి నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకు%శీ%దన్నారు .రాష్ట్రంలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ ఎత్తివేసి పేదవాడి నడ్డి విరిచారని , ప్రభుత్వం మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేట్ పరం చేసి శాశ్వతంగా పేదవాడిని అనగదొక్కాలని చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శులు నక్క నగేష్,గిరిజాల బాబు,మండల అధ్యక్షులు యాదాల స్టాలిన్,సాపిరెడ్డి కామేష్,పోరాటి శ్రీను,కొత్తపల్లి శివాజీ,ఉట్టికూటి శైలజ, గంగారామ్,చింతపర్తి రాంబాబు,చాప రాజా,ముద్దాల అను, ముత్యాల పోసికుమార్, డాక్టర్ చోల్లంగి సత్యగిరి,ఓదూరి రాంకీ,పరిమళ నాని, అరిగేల హరీష్,కట్టా జమిందర్,పితాని హరికృష్ణ,టికి శ్రీను,కోల్లి వెంకటరత్నం,పట్టా ఉత్రేజ్, కోల్లి నానీబాబు,తదితరులు పాల్గొన్నారు

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత - 4600 కిలోల బియ్యం స్వాధీనం



**రావులపాలెం,పెన్ పవర్ నవంబర్ 3** :అక్రమ రేషన్ బియ్యం రవాణా చేస్తున్న వ్యక్తిని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. సోమవారం ఉదయం రావులపాలెం డిగ్రీ కాలేజ్ ఎదుట ఉన్న ఎన్హెచ్-16 రహదారిపై, పాలకొల్లు నుంచి జొన్నాడ వైపు అక్రమంగా బియ్యం తరలిస్తున్న జక్కంశెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.తన వాహనంలో ఉన్న 94 బస్తాల బియ్యం (సుమారు 4,600 కిలోలు) ను విజిలెన్స్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన టాటా ఏసీ వాహనం (నంబరు %ూా 39 ఔఖీ% 5794)ను కూడా అధికారులు పట్టుకున్నారు.విజిలెన్స్ అధికారుల రిపోర్టు ఆధారంగా రావులపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. చంటి తెలిపారు.
అక్రమ రేషన్ బియ్యం రవాణా చేసిన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# రూరల్ నియోజకవర్గం లో తుపాను ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక సహాయం,



## ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3** :మొంథా తుపాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ తో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న కుటుం బాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందనీ, రూరల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 221 కుటుంబాలకు రూ.3.61 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ మున్సిపల్ కళ్యాణ మండపంలో పట్టణ పరిధిలోని రూరల్ వార్డులకు చెందిన, మొంథా తుపాను లో పునరావాస కేంద్రాల్లో బస చేసిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి ఒక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు . మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కేజీల బియ్యం తో పాటు ఆరు రకాల నిత్యావసర సరుకులు అంద జేస్తున్నట్లు తెలిపారు. తుపాను ప్రభావం వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, కౌలు రైతుల కి అన్ని విధాలా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సాగు హక్కు పత్రాలు కేవలం కౌలు రైతుల ప్రయోజనార్థమేనని, యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రూరల్ మండలం పరిధిలో తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. త్వరలో చేతివృత్తుల వారికి "ఆదరణ" పరికరాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రూరల్ నియోజకవర్గ పట్టణ ప్రాంత పరిధిలో 28 కుటుంబాలకు రూ.48,000 ఆర్థిక సహాయం అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసిల్దార్ పి. హెచ్. జి. ఆర్. పాపారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు వడ్డీ వర ప్రసాద్, శీలం గోవింద్, రొంపిచర్ల ఆంటోనీ, గొందేసి హరినాథ్ రెడ్డి, కొప్పిశెట్టి చిన్ని, కక్కల రమేష్, చిట్టిబోయిన శ్రీనివాస్, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, నరసింహమూర్తి, చలమూరి సత్యనారాయణ, సింగవరపు సత్యనారాయణ, కేత అప్పారావు, పాలిక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయంలో భక్తుల సందోహం- విరాళం అందజేసిన దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 3** :కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచే స్వామివారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.
భక్తులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అష్టోత్తరార్చనలు నిర్వహించి పరమేశ్వరుని దివ్య కటాక్షం పొందారు. అనంతరం భక్తులు ఆలయ వసంత మండపంలో జరిగే ఏడు వారాల వెంకటేశ్వర స్వామి నిత్యకార్యక్రమాల్లో పాల్గొన్నారు.
ఆలయ పరిసరాలు "హరహర మహాదేవ", "గోవింద గోవింద" నినాదాలతో మార్మోగాయి.
ఈ సందర్భంగా ఆలయ నిత్య అన్నదాన పథకానికి వీరవాసరం మండలం చింతలకొటిగరువు గ్రామానికి చెందిన పంజా జయరామ్, లావణ్య దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.50,116 విరాళం అందజేశారు.వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వదించగా, ఆలయ అధికారి శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.

# ఆగి ఉన్న లారీ ఢీ కొట్టి వ్యక్తి మృతి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 3** : ఆగి ఉన్న లారీని మోటర్ సైకిల్ తో ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి రమణక్కపేట వద్ద జాతీయ రహదారిపై లారీ ఆగి ఉంది. జీలుగుమిల్లి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి లారీ వెనక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ ఎం సుబ్బారావు పరిశీలించారు. మృతుడు వివరాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు .కొయ్యలగూడెం నుండి వచ్చిన 108 వాహనంలో మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పంట నష్టం నివేదిక పై అభ్యంతరాలు ఉంటే తెలుపండి-ఏ ఓ బలుసు రవి

**కపిలేశ్వరపురం పెన్ పవర్ నవంబర్ 3**
గత నెల అక్టోబర్ 28వ, తేదీన సంభవించిన మో0థా తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులు తో కురిసిన వర్షాలకు వరి పంట చేలకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ అధికారులు నమోదు ప్రక్రియ పూర్తయ్యిందని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల రైతు సేవా కేంద్రం లో సోమవారం మీడియా కు వివరించారు. పంట నష్ట పోయిన రైతుల జాబితా గ్రామ రైతు సేవా కేంద్రాలు వద్ద వ్యవసాయ సహాయ అధికారులు ప్రదర్శించారన్నారు. సంబంధిత రైతులు తమ గ్రామాల పరిధిలో వున్న రైతు సేవా కేంద్రాలు వద్ద పెట్టిన పంట నష్ట పోయిన రైతుల జాబితా లో తమ పేరు లేకపోతే సచివాలయ వ్యవసాయ సహాయ అధికారికి తెలియ పరచాలని పేర్కొన్నారు. ఈ రోజు సాయంత్రానికి పంట నష్ట వివరాలు జిల్లా కలెక్టర్ వారికి సమర్పించడం జరుగుతుందన్నారు. బాధిత రైతుల ఆధార్ కార్డు తో అనుసంధానం అయిన బ్యాంక్ ఖాతా కు ప్రభుత్వ పరిహారం జమ అవుతుందని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి మీడియా ద్వారా రైతులకు వివరించారు. ఈ మీడియా సమావేశంలో కపిలేశ్వరపురం గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయ అధికారులు బాలసాయి,నాగబాబు లు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే మొట్టమొదటి ఖరీఫ్ సీజన్ కొనుగోలు కేంద్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ప్రారంభం..





- కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50వేల తార్పలిన్లు ఉచితంగా అందజేస్తాం..
- కౌలు రైతును ఆదుకునేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం..
- ధాన్యం మిల్లుల తరలింపుకు 36 వేల వాహనాలను ఏర్పాటు
- ధాన్యం కనుగోలు చేసిన 24 గంటల లోపుగా నగదు జమ చేయడానికి చర్యలు తీసుకున్నాం.
- ఇన్పుట్ సబ్సిడీకి, ధాన్యం కొనుగోలుకు సంబంధం లేదు...
- అభివృద్ధి, సంక్షేమం రెండు జరగాల్సిందే.. పల్లె పండగ పేరుతో 34 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించుకున్నాం...

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 3.**
గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాండేడ్ల మనోహర్ వెల్లడించారు
సోమవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. గత రబీ సేవలను సీజన్లో కూడా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేసి నిర్ణీత గడువు కంటే ముందుగానే ధాన్యం నగదును జమ చేయడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు కూడా కోట్లాది రూపాయలను రైతులకు బకాయిలు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టిందని, కూటమి ప్రభుత్వం రాగానే రూ.1,674 కోట్లాది రూపాయల బకాయిలను రైతులకు జమ చేయడం జరిగిందని, అలాగే రూ.400 కోట్ల రూపాయలు బకాయిలను మిల్లర్లకు చెల్లించడం జరిగిందన్నారు. కౌలు రైతులు ఎక్కువమంది ఉన్నారని వారు నష్టపోకుండా ఏ విధంగా ఆదుకోవాలనేది ఆలోచన చేస్తున్నామని, తప్పకుండా కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50 వేల తార్పాలిన్లను ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేయడం జరిగిందని, ఎక్కడ గన్ని బ్యాగులు కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించేందుకు 34 వేల వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ పంపిణీకి 9 వేల వాహనాలను రూ.1,600 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసి నిత్యవసర వస్తువుల సరఫరాని ఇంటి వద్దకే అనేది చేయడంలో విఫలమైందని, నేడు రాష్ట్ర వ్యాప్తంగా 29,750 రేషన్ షాపులను తెరిచి లబ్ధిదారులు ఏ సమయంలోనైనా రేషన్ పొందేందుకు అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఏమి చేస్తున్నారు. రానున్న రోజుల్లో గిరిజన సొసైటీల ద్వారా, ఆర్గానిక్ ఉత్పత్తులు పండించే రైతుల ద్వారా రేషన్ దుకాణాలకు అవసరమైన సరుకుని లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి ప్రజా సమస్యల పైన ప్రజలు కోరుకుంటున్న అంశాల పైన నిర్భయంగా పోరాటం చేసే వ్యక్తి మన బొలిశెట్టి శ్రీనివాస్ అని కొనియాడారు. ఈరోజున 12 వేల సిబ్బందితో 34 వేల ట్రాక్టర్లు లారీలు తో దాదాపు నాలుగు వేల రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటిసారి వాట్సాప్ ద్వారానే మీరు కోరుకొన్న మిల్లుకు, నచ్చిన తేదీల్లో దాన్ని అమ్ముకునేందుకు సాంకేతికతను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని అందరూ సహకరించాలని ఇంత భారీగా జరుగుతున్న ఈ ప్రక్రియలో చిన్న చిన్న ఉంటాయి దయచేసి క్షేత్రస్థాయిలోని అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు ఏ విధమైన జాప్యం లేకుండానే 24 గంటల్లోనే వారికి డబ్బు జమ కావడం జరుగుతుందని రైతుల తరఫున నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును నిర్ణయించడం జరిగిందని, అంచనాలకు మించి దానం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే దాన్ని కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.
తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంటనే ధాన్యం జమ చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైంది అన్నారు. గతంలో ఆరుగలం పండించిన రైతు దాన్ని అమ్మిన డబ్బులు ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూసే పరిస్థితి ఉండేదని నేడు అది లేదన్నారు. తాడేపల్లిగూడెంలో రహదారులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి. రహదారుల సమస్యను పరిష్కరించాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆర్.గోవిందరావు, చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జెఎస్పి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, బిల్డింగ్ అసోసియేషన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, ఆరుగొలను సర్పంచ్ పి బుచ్చిబాబు, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, అగ్రికల్చర్ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజ, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, ఏడిఏ ఆర్ గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# చిన్నపరిశ్రమల స్థాపనకు తోడ్పాటు అందిస్తాం.






## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 03:**స్థానికంగా లభ్యమయ్యే వనరులను సద్వినియోగం చేసుకుని చిన్న పరిశ్రమల స్థాపనపై యువత, మహిళలు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మండలంలోని చెముడులంకలో నిర్వహించిన (ఎంఎస్ఎంఈ) అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇటీవల మొంథా తుఫాను సహాయక చర్యల్లో విశేష సేవలందించినందుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే బండారును ఆలమూరు ఎంపీడీవో ఏ.రాజు ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయరంగంతో పాటు గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కొబ్బరి, అరటి వంటి పంటల ఉప ఉత్పత్తులతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ముడిసరుకు సమృద్ధిగా లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను విస్తృతంగా ప్రోత్సహిస్తుందని చెప్పారు. గతంలో మహిళలకు పరిశ్రమల స్థాపనలో అవకాశాలు తక్కువగా ఉన్నా,ఇప్పుడు మగవారికన్నా అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. డ్వాక్రా గ్రూపులతో పాటు మహిళలు చిన్నపరిశ్రమల స్థాపనపై కూడా ఆలోచించాలని సూచించారు. యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధి పథకాలు దోహదం చేస్తాయని తెలిపారు. సొంత స్థలాలు ఉన్నవారికి పరిశ్రమల స్థాపనకు శిక్షణ, రుణ సహాయం అందించడంతో పాటు స్థలం లేని ఔత్సాహికుల కోసం ప్రభుత్వం షెడ్లు ఏర్పాటు చేసి పరిశ్రమలకు కేటాయించే ఆలోచనలో ఉందని చెప్పారు. రావులపాలెంలో ఎంఎస్ఎంఈ అవగాహన మరియు సహకారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.కేశవవర్మ, ఎన్ఈపీడీఏ జోనల్ మేనేజర్ టి.శ్రీనివాసరావు, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో ఏ.రాజు, తహసిల్దార్ ప్రకాష్ బాబు, సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజోపయోగకర కార్యక్రమాలు చేపట్టే వ్యక్తి ముసిరెడ్డి నాగేశ్వరరావు- ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 3:** ప్రజోపయోగకర కార్యక్రమాలు చేపట్టే వ్యక్తి ముసిరెడ్డి నాగేశ్వరరావు అని అదే లీడర్ లక్షణమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ముందుగా షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అన్నదానానికి షెడ్డు, భక్తులకు మరుగుదొడ్లు నిర్మించారు. అనంతరం పి4 పథకంలో క్యాన్సర్ బారిన పడిన అనాథ దంపతులకు నిర్మించి ఇచ్చారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కనకదుర్గ ఆలయానికి స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కాట్రావులపల్లి గ్రామం నన్ను ఎప్పుడు ఎంతో అభిమానిస్తూ ఉంటుందని ఈ గ్రామానికి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రధానంగా నాగేశ్వరరావు చెప్పినటువంటి శ్రామిక నగర్ కాలనీకి సిమెంట్ రోడ్డులు, కాట్రావులపల్లి మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు రామేశ్వరంపేట వరకు తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. కాట్రావులపల్లిలో మంచినీటి ఎద్దడిని తీర్చి గోదావరి నీళ్లు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి శుద్ధి చేసిన మంచినీరు సంవత్సరం తిరిగేసరికి అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, పిలా మహేష్, పోలినాటి ధర్మానందకుమారి, ఎల్లాటి అమ్మాజీ, కాట్రావులపల్లి గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి-ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 3:**రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం కురుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలన్నారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని హితవుపలికారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. అంతేగాక రైతులు కావలసిన గోనె సంచులు వంటివి సరఫరా చేస్తారన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో పండిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సదుద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్ పర్సన్ ఎలమాటి భాస్కరరావు, కొయ్యలమూడి సుధారాణి చిన్నబాబు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పీఠానికి విగ్రహాలు బహుకరణ.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 03:**ఆలమూరు మండలం చెముడులంక శివారు గాంధీనగరం అయ్యప్ప స్వామి పీఠం ద్వారా పూజలు నిర్వహించడానికి కావలసిన వినాయక స్వామి, సుబ్రమణ్యం స్వామి, అమ్మవార్ల విగ్రహాలను బహుకరించారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన కర్రి వర్మ స్వామి,పడాల వరబాబు స్వామి, పామర్తి వీర్రాజు స్వాములు ఈ విగ్రహాలను బహుకరించారు. రావులపాలెం నుండి గాంధీనగరం వరకూ గ్రామోత్సవం నిర్వహించి అయ్యప్ప స్వామి పీఠంకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప గురుస్వాములు గారపాటి శివన్నారాయణ గురుస్వామి,దూలం శ్రీనివాస్ గురు స్వామి,బోణం లక్ష్మణరావు గురుస్వామి, కూసి శ్రీనివాస్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

* ఎస్సై మోహన్ కుమార్



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 3:** కాజులూరు మండల పరిధిలోని పలు శైవక్షేత్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై ఎం .మోహన్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆలయాల వద్ద ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, కార్తికమాస పర్వదినాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఇటీవలి రోజుల్లో గ్రామాల్లో చోరీ సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో కొన్నిచోట్ల వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానా స్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను సూచించారు. గ్రామ శివారులు, ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చోరీలు, అనవసర సంఘటనలను నిరోధించవచ్చని ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు.

# నిర్వాసితుల ఖాతాలో ఇంటి స్ట్రక్చర్ వేల్యూష్యన్ జమ

* నిర్వాసిత ప్రజల్లో ఆనందం
* కూటమి ప్రభుత్వ అధినాయకులకు పాలాభిషేకం



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 3.** పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అటువంటి ప్రాజెక్టుకి సర్వం త్యాగం చేస్తున్న కూనవరం మండలంలోని 9 గ్రామాలైన ముందుగా టేకుబాక,కొండ్రాజు పేట,వాల్సర్ పేట గ్రామంలోని నిర్వాసితులకు ఇంటి స్ట్రక్చర్ వాల్యుయేషన్ పడినందున నిర్వాసిత ప్రజల్లో ఆనందం. టేకుబాక గ్రామానికి 10 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లో జమ కావడంతో ఆ గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీలో మొట్టమొదట మన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మాట్లాడి ముంపు మండలాల ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. 2022 గోదావరి వరదలు వచ్చినప్పుడు చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్యాకేజీ ఇచ్చే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారని,ఇచ్చిన మాటను నెరవేర్చారని గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలోని తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు,సోమక సత్యనారాయణ,సర్పంచ్ బొల్లి లక్ష్మి,ఇంటి భాస్కరరావు, గడేసుల ప్రేమ్చంద్,ఏచ్చు రాము గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి 30 మంది జనసేనలో చేరిక

## జనసేన కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, పెన్ పవర్,నవంబర్ 3:** కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే పంతం నానాజీ చూపిస్తున్న కృషి, అలాగే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ప్రజాప్రయోజన నిర్ణయాలకు ఆకర్షితులై వైసీపీ నుంచి 30 మంది నేతలు జనసేనలో చేరారు. తిమ్మాపురం గ్రామంలోని రేపాక గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో రేపాక గార్డెన్స్ అధ్యక్షులు సిహెచ్ఎస్వి రమణమూర్తి ఆధ్వర్యంలో, తిమ్మాపురం జనసేన సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ అధ్యక్షతన ఎమ్మెల్యే పంతం నానాజీ సమక్షంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా నానాజీ వీరందరికీ జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రమణమూర్తి మాట్లాడుతూ, "డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి సేవా తత్వం, నిజాయితీ, నిర్ణయాత్మకత మాకు ప్రేరణగా మారాయి. అందుకే జనసేనలో చేరాం" అని తెలిపారు. చేరిన వారిలో పాలిక ఏడుకొండలు, నిమ్మల గంగాధర్, జయప్రకాష్, శ్రీనివాస్, శాస్త్రిగారు, కోటిపల్లి రాజశేఖరం, కొండపల్లి సూర్యనారాయణ, తుమ్మల సత్యానందం తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 4వ డివిజన్ లో ఎంపీపీ స్కూల్ ఆధునీకరణ పనులు ప్రారంభం



* ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 3 :** సమాజంలో కీలకమైనది విద్య మాత్రమేనని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లో రౌండ్ టేబుల్ ఇండియా సీఎస్ఆర్ నిధులు రూ. 9 లక్షలతో ఎంపీపీ స్కూల్‌లో ఆధునీకరించిన పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాఠశాల పరిస్థితిని నక్కా చిట్టిబాబు తన దృష్టికి తీసుకురాగా మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల పనులు చేసేందుకు వీల్లేనందున తాను రౌండ్ టేబుల్ ఇండియా సహకారాన్ని కోరగా వారు వెంటనే స్పందించి పాఠశాల శ్లాబ్ లీకేజ్‌లు, మరుగు దొడ్ల అభివృద్ధి తదతర పనులను రూ. 9 లక్షలతో చేపట్టారని అభినందించారు. తాను శాసన సభ్యుడిగా నగరంలో మూడు స్కూళ్లను ఉన్నత పాఠశాలలుగా మార్చామని గుర్తు చేశారు. మోరంపూడి స్కూల్లో తరగతి గదులు నిర్మించాలని రౌండ్ టేబుల్ ఇండియా నీ కోరగా వారు అంగీకరించడం సంతోషకరమన్నారు. మరిన్ని పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. గత పాలకులు పేదలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లను సచివాలయాలుగా మార్చేశారని, త్వరలోనే కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించనున్నామని తెలిపారు. నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ, నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేస్తూ అందరి మన్నన్నలు పొందుతున్నారన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ మోహన్, వైస్ చైర్మన్ వరుణ్ జెట్టి, సెక్రటరీ సూర్య, శ్రీనివాస్, ఆది శంకర్, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, బందారు శ్రీనివాస్, జక్కంపూడి అర్జున్, యాళ్ల శ్రీనివాస్, బుడ్డిగ రవి, గూటాల సంజీవ్, గుత్తుల రమేష్, అప్పిరెడ్డి కుమార్, బొట్టా వీరబాబు, శేఖర్, విద్య శాఖ అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రావులమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 03:** ఆలమూరు గ్రామదేవత రావులమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా పీటల మీద వంటిపల్లి పాపారావు దంపతులు కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో ఆలయం అత్యంత అద్భుతంగా నిర్మిస్తామని ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎన్టియుసి అధ్యక్షులు బట్టి శ్రీనుకు పితృ వియోగం



**ఆలమూరు, పెన్ పవర్ ,నవంబర్ 03:** మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన కొత్తపేట నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను)కు పితృవియోగం జరిగింది. శ్రీనివాస్ రెడ్డి తండ్రి సూర్యనారాయణ రెడ్డి(80)అనారోగ్యంతో రావులపాలెం భవాని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు జొన్నాడ కూటమి నాయకులు ఆసుపత్రికి వెళ్లి సంతాపం తెలిపారు. ఆయన స్వగ్రామైన జొన్నాడలో అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటుగా మండల కూటమి నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జనార్దనస్వామిని దర్శించుకున్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లా భక్తులు.




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 03:** మండల కేంద్రమైన ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధనస్వామివారిని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు సోమవారం దర్శనం చేసుకున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా నవ జనార్ధన ఆలయాల దర్శనంలో భాగంగా తామంతా ధవళేశ్వరం, మడికి, జొన్నాడలను దర్శనం చేసుకుని ఆలమూరు వచ్చినట్లు వారు తెలిపారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తమకు సాదర స్వాగతం పలికారని వారంతా ఆనందం వ్యక్తం చేశారు. మరే క్షేత్రంలోనూ ఇంతటి స్వాగతం లభించలేదన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వారంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు వారికి క్షేత్ర వైశిష్ట్యాన్ని తెలియజేశారు. ఆలమూరు జనార్ధన ఆలయం ప్రభుత్వం, భక్తుల సహకారంతో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి- డాక్టర్ చల్లా.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 03:** ఆలమూరు: గత నెలలో వచ్చిన మొంథా తుఫాన్ కారణంగా ఆలమూరులో మొత్తం ఆయకట్టులో 80% వరకు వరి చేలు పడిపోవడం జరిగినదని తనను కలిసిన రైతులు కౌలు రైతుల యొక్క వరి చేలు పరిశీలించిన అనంతరం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అన్నారు. తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులు ఎకరాకు 30 వేల నుంచి 40 వేల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని,తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని డాక్టర్ చల్లా అన్నారు. వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనాలని డాక్టర్ చల్లా కోరారు.

# దోమ కాటుకు బలి కావద్దు






వైద్యాధికారిని డాక్టర్ శ్వేత

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 3:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల బెడద తగ్గించుకోవచ్చని దోమతెరలు వాడుకోవాలని 104 వైద్యాధికారిని డాక్టర్ శ్వేత అన్నారు. సోమవారం మండలంలోని మోహనాపురం శరభవరం లక్ష్మీపురం గ్రామాల్లో 104 వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా 108 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మోహనాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ నీటి నిల్వలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గి నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటిని వాడుకోవాలని నీటి నిల్వలు లేకుండా లార్వా పెరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ,ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**సీతానగరం, పెన్ పవర్ ,నవంబర్ 3:**
రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం సీతానగరం మండలం లంకూరు గ్రామం లో కస్తూరిబా గాంధీ ఆశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయనంద మహారాజ్ తెలిపారు.
ఈ వైద్య శిబిరం లో డాక్టర్"యన్నమని రామచంద్ర రావు డాక్టర్ రాయుడు. డాక్టర్ రమేష్ బాబు. సుమారు 250మందికి రోగులకు వైద్యసేవలు అందించారు .వీరిలో 97మందికి రక్త నీరుడు పరీక్షలు, 04 గురుకి థైరాయిడ్ పరీక్షలు చెసినారు.
పరమహంస యోగానంద నేత్రలయ వేమగిరి వారిచే సుమారు70మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 12 మందిని శుక్లాం ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆసుపత్రి కి తీసుకుని వెళ్ళినారు. 11మందికి కళ్లజోళ్లు ఇవ్వనున్నారు. మరియు ఈ శిబిరంలో డా"యన్నమనిరామచంద్ర రావు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో పరమహంస యోగానంద నేత్ర లయం సిబ్బంది కరీం, మణికంఠ, ప్రసాద్ పాల్గొన్నారు.
కస్తూరిబా గాంధీ ఆశ్రమంలో రోగులకు సహాయకులుకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమప్రతినిధి జి. సుశీల రామకృష్ణ మిషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ యన్నమని వెంకట నారాయణ, యనమని సురేష్, శ్రీమతి సాధన పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం ప్రజల హక్కు

**భీమిలి నియోజకవర్గంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం**
**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ విస్తృత కార్యక్రమం**






**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 03 :**మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ప్రజా వైద్యం ప్రజల హక్కు పేరుతో మెడికల్ కాలేజీల ప్రైవే టీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం భీమిలి నియోజకవ ర్గంలో ఉత్సాహంగా సాగింది. పద్మనాభం మం డల వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఈ సంత కాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపీ మం డల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివా సరావు చిన్న శ్రీను హాజరై పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ప్రజల ప్రాథమిక హక్కు. ప్రజల ఆరోగ్యంపై వ్యాపార ధోరణులు ప్రబలకుండా వైఎస్ఆర్సీపీ పోరాటం చేస్తుంది. వైద్య విద్య అందరికీ అందు బాటులో ఉండాలనే దీక్షతో ఈ కోటి సంతకాల ఉద్యమం ప్రారంభించబడింది అన్నారు.
ఈ కార్యక్రమంలో విశాఖ వైస్ జడ్పీ చైర్మన్ సుంకరి బాబు, పద్మనాభం ఎంపీపీ కే. రాంబా బు, పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న వన్ ధన్ వికాస్ కేంద్రాలను బలోపేతం చేయాలి

**పంట ఉత్పత్తులు అమ్మకంలో దళారుల ప్రమేయం తగ్గించాలి**



**పాడేరు, పెన్ పవర్ నవంబర్ 03:** భగవాన్ బిర్సా ముండా 150 వ జయంత్యుత్సవాలు సందర్భంగా ఐటిడిఏ కాఫీ హౌస్ నందు నిర్వహించిన సమావేశములో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా వివిధ రకాల పంటలను, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులును మార్కెట్ ధరకు కొలుగోలు చేసి, గిరిజన మహిళల ఆర్థిక పురోగాభివృద్ధికి జీవన పరిస్థితులును మెరుగుపరచడానికి , జీవనోపాధులు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు . శిక్షణల ద్వారా సాంకేతికను అందిపుచ్చుకోవడం కోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉండటం వలన మన ప్రాంతంలో పండే పంటలను మార్కెటింగ్ చేసుకోనుటకు ఉండే అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వన్ దన్ వికాస్ కేంద్రాలలో ఉన్న నిధులను దుర్వినియోగం చేసిన యెడల క్రమ శిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ ప్రాంతంలో పండే కాఫీ , మిరియాలు , అల్లం , పసుపు , అడ్డాకుల, రాజ్మా వంటి పంటలను దళారుల ప్రమేయం లేకుండా హబ్ ల ద్వారా సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ ద్వారా మార్కెటింగ్ చేసుకొనుటకు డిమాండ్ కు తగ్గట్లు సప్లై ఉండాలని దానికి తగ్గట్లు ఏర్పట్లు చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 106లు వన్ ధన్ వికాస్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. జిల్లా లో ఉన్న1617 పివిటిజి గ్రామాలలో ఇన్ఫర్మేషన్ , ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ ఐఈసీ ప్రోగ్రాంల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేసి పెద్ద ఎత్తున ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు , అయుష్ మాన్ భారత్ కార్డులు , కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆర్ వోఎఫ్ఆర్ పట్టాలు, కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్, ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ జన్ జాతీయ గౌరవ్ దివాస్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎపివో, వేంకటేశ్వర్లు, డి ఆర్ డిఏ పిడి వి. మురళి , పీఎమ్ యు రాంబాబు, ప్రతినిధులు , వివిధ మండలాల ఎమ్ పిడివోలు, వి డి వి కె సభ్యులు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో సేంద్రీయ రైతు సంఘాలు ను ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించాలి.



జిల్లా కలెక్టర్ ఏ ఎస్.దినేష్ కుమార్.



**పాడేరు, పెన్ పవర్ నవంబర్ 03:** జిల్లాలో సేంద్రియ రైతు సంఘాలను ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయం ప్రోత్సాహించాలి. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన లో భాగంగా 36 రకాల ప్రభుత్వం పథకాలను వినియోగించుకొని జిల్లా వ్యవసాయ అభివృద్ధిని సాధించాలి. సోమవారం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాని ఈ పథకంలో చేర్చడం జిల్లా ప్రజలకు ఒక వరం అన్నారు . ఈ పథకంపై అగ్రికల్చర్ , హార్టీకల్చర్ , పశు స%శీ%వర్ధక శాఖ , డి ఆర్ డి ఏ , కోపరేటివ్ , మార్కెటింగ్ మొదలగు శాఖలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . జిల్లాలో సేంద్రియ రైతు సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు . సేంద్రియ వ్యవసాయంని ప్రోత్సాహించాలి. పంట మార్పిడి విధానం ద్వారా పంట దిగుబడులు సాధించవచ్చానన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని, మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ,సాంకేతికతను రైతులకు అందించాలన్నారు . పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడే విధముగా రైతులను ప్రోత్సాహించాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు ,విత్తనాలు పంపిణీ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్ , లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు , జిల్లా ఉద్యాన శాఖ అధికారి కర్ణ తదితరులు పాల్గొన్నారు .

## స్వర్ణాంధ్ర సేవలు ఆదర్శనీయం ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం,పెన్ పవర్, నవంబర్ 3**
నగరంలో గత 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి ప్రశంసించారు. సంస్థ దీర్ఘకాలం నడపాలంటే మూల నిధి ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగరవాసులందరూ సహకరించాలని తన వంతు సహాయం కూడా స్వర్ణాంధ్ర అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పుష్కర్ ఘాట్ లో సుమారు 250 మందికి పండ్లు, రగ్గులతో పాటు ప్రత్యేక భోజనం అందించారు. అడిషనల్ సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్ బి ఎం మురళీకృష్ణ మాట్లాడుతూ, స్వర్ణాంధ్రతో తనకు మూడు దశాబ్దాలు అనుభవం ఉందని వారి సేవలు సమాజానికి ఉపయోగర్థం గా ఉంటాయన్నారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు మూడు లక్షల 75వేల మూల నిధిని ఏర్పాటు చేశామని మూల నిధికి లక్ష రూపాయలు అందించడానికి ముందుకు వచ్చిన సిపి రెడ్డి, పదివేల రూపాయల మూల నిధి ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన మెహర్ మధు గ్రంధి వెంకటేశ్వర రావు లకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా సుమారు తొమ్మిది లక్షల మందికి అన్నదానం అందించామని 22,000 మంది స్వచ్ఛంద సేవకులు సేవలందించనన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జిల్లా నాయకులు ఉప్పులూరి జానకిరామ్, స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి (రావులపాలెం),గంగరాజు పాల డైరీ అధినేత నిమ్మలపూడి గోవిందు, ఎన్ఎస్ఆర్ ట్రేడర్స్ అధినేత నాల నరసింహారావు విశ్రాంత సిటీ ప్లానర్ ఎం సత్యనారాయణ రాజు, నైననాల కృష్ణారావు, యువర్ హోమ్స్ ఇంటీరియర్స్ అధినేత కడియాల గోపాలకృష్ణ, అనుకుమార జైన్, కాశి, స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ బెన్నీ ఇన్ని బాబు తదితరులు పాల్గొని సేవలందించారు.

## సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 3.**కూనవరం పంచాయతీలోని టేకులబోరు గ్రామం 11వ వార్డు నందు ఎంపీటీసీ నిధులతో సుమారు 100 మీటర్ల సిసి రోడ్ నిర్మాణానికి సర్పంచ్ హేమంత్ గాంధీ, జనసేన ఎంపీటీసీ బండారు సాంబశివరావు శంకుస్థాపన చేశారు. 2లక్షల వ్యాయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ నుండి గ్రామాల అభివృద్ధికి దోహదపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో లంబు శ్రీను,గండికోట పండు,లంబు సురేష్,కాంట్రాక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపూడిలో మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 3:**
మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులకు తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 25 మంది మత్స్యకారులకు ప్రభుత్వ నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్యనారాయణ, రంగారావు, ప్రసాదు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

## రాష్ట్ర రేడియాలజీ సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థుల కీర్తి పతాక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 03 :**
గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రేడియాలజీ సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభాపాటవాలతో మెరిశారు. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం నిర్వహించిన పరిశోధన పత్రాల మరియు ప్రదర్శనల విభాగాల్లో ఎ.ఎమ్.సి విద్యార్థులు పలు బహుమతులు కైవసం చేసుకున్నారు.
మొత్తం 180 పరిశోధన పత్రికలలో డా. జి. పుష్పిత అగ్రస్థానం సాధించి, ప్రతిష్టాత్మక వైజాగ్ సిటీ సబ్ చాప్టర్ అవార్డు మరియు బంగారు పతకాన్ని అందుకున్నారు. అదే విభాగంలో డా. జయగురు సంబతరాజన్ ద్వితీయ స్థానం సాధించి డా. రాజారెడ్డి గోల్డ్ మెడల్ను గెలుచు కున్నారు. అలాగే డా. మేఘన అడిగ విశేష ప్రతిభ కనబరిచి ప్రత్యేక ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, కింగ్ జార్జ్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా. వాణి, రేడియాలజీ విభాగాధిపతి డా. బుజ్జి బాబు, ఆచార్యులు డా. ఉమా మహే శ్వరరావు తదితరులు విద్యార్థులను అభినం దించారు. విద్యార్థుల ప్రతిభ రేడియాలజీ విభాగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com